## మన కడప స్వచ్ఛ కడప

**కడప, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:**

కడప నగరం కాగితాల పెంట నుండి 43వ డివిజన్ లో "మన కడప స్వచ్ఛ కడప" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కడప నగరంలో ప్రతి డివిజన్ పరిశుభ్రంగా ఉండాలని, మురుగు కాలువల్లో చెత్త పేరుకు పోయి రోగాలు ప్రబలకుండా ఉండాలన్న సంకల్పంతో మున్సిపల్ అధికారులను వెంటపెట్టుకొని మన కడప స్వచ్ఛ కడప కార్యక్రమాన్ని నిర్వహిస్తూ మురుగు కాలువలు, చెత్త నిర్వహణ, శానిటేషన్ పనులపై ఆయా డివిజన్లల్లోనే సమీక్షలు నిర్వహించాము. ఇందులో భాగంగా నేడు కాగితాల పెంట 43వ డివిజన్ పర్యటనలో రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి మున్సిపల్ మరియు శానిటేషన్ అధికారులు, డివిజన్ ఇంచార్జ్ మరియు టిడిపి నాయకులు ప్రజలు కార్యకర్తలతో కలిసి పాల్గొనడం జరిగింది.




# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 26 ఏప్రిల్ 2025




డీజీపీ తో మంత్రి మండిపల్లి

# అడవిని వదులుతున్న వన్యమృగాలు..!

- ఈమారు దొండ్లోపల్లిలో అడవి దుప్పి..!
- అడవిని వదలడంతో కుక్కల దాడికి గురి
- నెల క్రితం నందలూరులో కుక్కల దాడికి గురైన జింక
- నీటి కోసమే అడవిని వదులుతున్న వన్య మృగాలు
- అటవీ ప్రాంతంలో నీటి కుంటల ఏర్పాటు అత్యవసరం

**అన్నమయ్య జిల్లా అటవీ ప్రాంతంలో అడవిని వదిలి సమీప గ్రామాల్లోకి వన్య మృగాలు రావడం షరా మామూలు తంతయ్యింది.. వేసవి రాకతో నీటి కోసమే వన్యమృగాలు అటవీ సమీప గ్రామాల్లోకి వస్తున్నాయని తెలిసినా అటవీ ప్రాంతంలో నీటి కుంటల ఏర్పాటు అంశం హామీగానే మిగిలిపోతూ వస్తుంది.. రెండు రోజుల క్రితం పుల్లంపేట మండలం దొండ్లోపల్లిలో అడవి దుప్పి వచ్చి కుక్కల దాడికి గురైంది.. ఇలా తరచూ జరుగుతున్నా ప్రత్యామ్నాయ చర్యలపై ఫారెస్ట్ శాఖ దృష్టి పెట్టకపోవడం దురదృష్టం.. ప్రభుత్వ పరంగా కూడా ఫారెస్ట్ శాఖ వన్యమృగ సంరక్షణ చర్యలు తీసుకునేందుకు అవసరమైన నిధులు సమకూర్చాల్సిన అవసరం కనిపిస్తుంది...**



కుక్కల దాడి నుంచి తప్పించుకొని ఇంట్లోకి దూరిన అడవి దుప్పి (ఫైల్ ఫోటో)

**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)**

అన్నమయ్య జిల్లాలో అడవిని వదులుతున్న వన్య మృగాలు తరచూ కుక్కల దాడికి గురవుతున్నాయి. రెండు రోజుల క్రితం పుల్లంపేట మండలం దొండ్లోపల్లి గ్రామంలో అడవిని వదిలి వచ్చిన అడవి దుప్పి కుక్కల దాడికి గురై ఓ ఇంట్లోకి దూరింది. ఇంట్లోకి దూరిన అడవిదుప్పిని ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకొని చిట్వేలి అటవీశాఖ కార్యాలయానికి తరలించారు. నెల క్రితం నందలూరు మండలం లో కుక్కల దాడిలో జింక గాయపడిన విషయం తెలిసిందే. అంతకుముందు కూడా ఇదే మండలంలోని కన్యకచెరువులో నీరు తాగుతుండగా ఓ జింక కుక్కలు దాడికి గురైంది. అదృష్టవశాత్తు ఇది గమనించి స్థానిక యువకులు జింకను రక్షించి ఫారెస్ట్ శాఖకు అప్పగించడం జరిగింది. ఇలా ఒక్కసారి కాదు రెండుసార్లు కాదు తరచూ అడవిని వదిలి వన్యమృగాలు జిల్లాలో అటవి సమీప గ్రామాల్లోకి వస్తుండటం రివాజుగా మారుతున్నది అటవీ ప్రాంతంలో తాగునీరు కరవవ్వడం వల్లనే తరచూ సమీప గ్రామాల్లోకి వన్య మృగాలు వచ్చేందుకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. ఏనుగులు సైతం అనేకమార్లు జిల్లాలోని అనేక అటవీ సమీప గ్రామాల్లోకి వచ్చి బీభత్సం చేసి వెళ్తుండడం జరుగుతుంది. ఒక్కో మారు ఏనుగుల దాడిలో ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు జరుగుతూ వస్తున్నాయి. అనేకమార్లు అటవీ సమీప గ్రామాల్లోని పంట పొలాలు ఏనుగుల దాడిలో ధ్వంసం అవుతున్నాయి. ఒక మారు క్రూర జంతువులైన చిరుతలు హైనాల వంటి వన్య మృగాలు కూడా అటవీ సమీప గ్రామాల్లో స్థానికులకు కనిపిస్తుండడం జరుగుతుంది.

ఇటీవలే మహాశివరాత్రి నాడు జిల్లా లోని ఓబులవారిపల్లి మండలం గుండాల కోన సమీపంలో ఏనుగుల దాడికి గురై ముగ్గురు భక్తులు మరణించిన విషయం తెలిసిందే. అడవిని వదిలి వన్యమృగాలు బయటికి రాకుంటే వేటగాళ్లకు చిక్కే పరిస్థితులు కూడా తప్పుతాయి. అన్నమయ్య జిల్లాలో తరచూ అటవీ సమీప గ్రామాల్లోకి వన్య మృగాలు వస్తున్నందున ఇవి రాకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకునేందుకు ఫారెస్ట్ శాఖకు ప్రభుత్వ పరంగా ప్రత్యేక నిధులు సమకూర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా అటవీ ప్రాంతంలో నీటి కుంటల ఏర్పాటుతో పాటు కంచెలు ఏర్పాటు వల్ల వన్య మృగాలు అడవిని వదిలే పరిస్థితులు తప్పుతాయి. ఈ విషయములో ప్రభుత్వము సత్వరము స్పందించి వన్యమృగ సంరక్షణకు తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం కనిపిస్తుంది. వన్యమృగ సంరక్షణ చట్టాలు అమలు కావాలంటే అందుకు అటవీ ప్రాంతంలో చర్యల అవసరమని గుర్తించాల్సి ఉంది. సత్వరము నీటి సమస్యలు వన్య మృగాలకు అటవీ ప్రాంతంలో లేకుండా తగు చర్యలపై దృష్టి సాధించాల్సి ఉంది. అన్నమయ్య జిల్లాలోని అడవి ప్రాంతంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఎర్రచందనం వృక్ష సంపద కూడా ఉంది. ఈ ఎర్రచందనం వృక్ష సంపద కొంతమంది స్మగ్లర్ల కారణంగా తరిగిపోతూ వన్యమృగాల రక్షణ కరవయ్యేందుకు మరో కారణంగా చెప్పవచ్చు. కొంతమంది వేటగాళ్లు ఈ అటవీ ప్రాంతంలో తరచూ వన్యమృగ వేట సాగిస్తున్నట్టు కూడా ఆరోపణలు ఉన్నాయి. వేటగాళ్ల కారణంగా అడవి పందుల మొదలు కణితలు, జింకలు, దుప్పిలు, కుందేళ్లు, కొండ గొర్రెలు తదితర వన్యప్రాణులు బలి అవుతున్నట్లు అవుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వము, ఫారెస్ట్ శాఖ సత్వరము స్పందించి వన్యమృగ సంరక్షణకు అవసరమైన చర్యలపై దృష్టి సారిస్తే అటు వన్య మృగాలను, అటవీ సమీప గ్రామాల రక్షణకు పరిస్థితులు సానుకూలమవుతాయి. అలాగే వన్య మృగాలను వేటాడే వేటగాళ్ల ఆటలు కట్టించేందుకు, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఎర్రచందనం వృక్ష సంపదను కాపాడుకునేందుకు ప్రభుత్వము అటవీ శాఖకు ఆధునిక సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం కనిపిస్తుంది.

## రాజంపేట 'రెవెన్యూ' కు 'ఫోన్' బెదిరింపు!!

**కలెక్టర్ ఆదేశాలు పాటిస్తే బెదిరిస్తారా?... సిబ్బంది సాక్షిగా కన్నీరు..**

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**



అక్కడ ప్రభుత్వ భూములు దర్జాగా ఆక్రమిస్తారు. సొంత ఆస్థి అన్నట్లు అమ్ముకుంటారు. ప్రభుత్వ భూములు వారి జాగీరు అనుకుంటారు. మాది 'పాడు' పనే అయితే ఏం చేస్తారు? అడ్డుకునే దమ్ముందా కలెక్టర్ ఆదేశిస్తే మాత్రం విధి నిర్వహణ అంత ఖచ్చితంగా చేస్తారా? నువ్వెంత..నీ స్థాయి ఎంత జాగ్రత్త అంటూ ఆకేపాడుకు చెందిన ఓ ఛోటా నాయకుడు రెచ్చిపోయాడు. ఫోన్‌లో రెవెన్యూ అధికారిని దుర్భాష లాడాడు. దీంతో ఫోన్‌లో పరుష పదజాలంతో దూషించినట్లు కూడ సమాచారం. ఎందుకంటే సిబ్బంది సాక్షిగా కార్యాలయంలోనే ఆ అధికారి కన్నీటి పర్యంతం అయ్యారు. విలపిస్తూ ఏడ్చారు. కలెక్టర్ ఆదేశాలు ప్రకారం పనిచేస్తే ఇంత దారుణంగా మాట్లాడుతారా? మాకేది రక్షణ అంటూ కార్యాలయంలో కీలక స్థానాల్లో ఉండే ఉద్యోగులు సైతం అబద్రతా భావంతో రాజంపేటలో పనిచేస్తున్నారు. రాజంపేట రెవెన్యూలో పనిచేయడం అంటే కత్తిమీద సాము లాగా మారింది. ప్రభుత్వ ఆదేశాలు తూచా తప్పకుండా పాటించడం వారికి సంకటంగా మారింది. రక్షణ కరువైంది. కాదంటే బయట చెప్పుకోలేరు. ఇది వారి దుస్థితి. జిల్లాలోనే సంచలనం సృష్టించిన ఆకేపాడులో భూముల ఆక్రమణలు, దందాపై సమగ్ర విచారణకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అక్రమ భూముల దందాపై లోతైన విచారణ జరుగుతోంది. అందులో భాగంగానే క్షేత్రస్థాయిలో సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఈ వ్యవహారం వారిని బెదిరించే వరకు వెళ్లింది. ఫలానా అధికారి కాకపోతే ఇంకెవరు నివేదికలు సిద్ధం చేస్తారు. కలెక్టర్ ఆదేశిస్తే మాత్రం మేం చేయకపోతే ఉద్యోగాలు ఉంటాయా అనేది అధికారుల ప్రశ్న. అయితే మాత్రం మేమంటే తెలియదా మా గురించి తెలిసి నివేదికలు పంపుతారా అనే స్థాయిలో పరోక్షంగా సిబ్బందికి తెలిసిన వారితో హెచ్చరికలు జారీ చేస్తున్నారు. దీంతో కార్యాలయంలో అబ్ధ్రతా బావం ఏర్పడింది. ఎవరు ముందు ఏమి మాట్లాడితే ఎలాంటి సమస్య వస్తుందో అనే పరిస్థితి సిబ్బందిలో ఏర్పడింది. రాజంపేటలో గతంలో ఈ బ్లాక్ మెయిలింగ్ బెదిరింపు సాంప్రదాయం లేదు. కొత్తగా ఈ సాంప్రదాయం రావడంపై సర్వత్రా చర్చనీయాంశం అయింది. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఫోన్ బెదిరింపు వ్యవహారంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు కూడ వారు భయపడుతున్నారంటే వారు విధి నిర్వహణ ఎంత భయపడి నిర్వరిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలో జిల్లా రెవెన్యూ అధికారులు క్రింది స్థాయి సిబ్బందికి ఎలాంటి రక్షణ కల్పిస్తారో ఆత్మస్థైర్యం ఏ స్థాయిలో నింపుతారో అన్నదాని బట్టే అక్రమాలు వెలుగు చూస్తాయి.

## రోడ్డు పక్కన నిర్మించిన నిర్మాణాలను పరిశీలించిన జెసి.



రోడ్డు ప్రక్కన ఉన్న షెడ్లను పరిశీలిస్తున్న జేసీ

**వీరపునాయనపల్లి, ఏప్రిల్ 25; ప్రభాతవార్త:**

వేంపల్లి చాగలమర్రి నేషనల్ హైవే ఎన్ హెచ్ 440 వీరాపునాయనిపల్లిలో నిర్మించిన తాత్కాలిక షెడ్లు నిర్మాణాలను శుక్రవారం జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పరిశీలించారు. వీటిని కేవలం నేషనల్ హైవే వస్తోంది డబ్బులు వస్తాయన్న భావనతోనే అప్పటికప్పుడు తాత్కాలికంగా షెడ్లు వేశారనీ పలువురు నుంచి ఫిర్యాదులు చేయడంతో వాటిని జేసి పరిశీలించారు. అనంతరం ఎన్ హెచ్ మరియు ఆర్ అండ్ బి అధికారులతో సమావేశం నిర్వహించారు. షెడ్ల పరిశీలించిన అనంతరం ఎలాంటి నిర్ణయం వెల్లడించలేదు. అయితే తెలైసిన సమాచారం మేరకు పరిశీలించిన అంశాలను జిల్లా కలెక్టర్ కు తెలియ చేసి కలెక్టర్ ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసి కమిటీ నివేదిక ప్రకారం డబ్బులు చెల్లించాలా లేదా అనే నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. ఈ తాత్కాలికంగా నిర్మించినటువంటి నిర్మాణాలకు డబ్బులు వస్తాయా రావా అనేది సందిగ్ధంలో ఉంది. వీటి పై ఏ నిర్ణయం వెలువడుతుందో తెలుసు కోవాలి అంటే మరి కొన్ని రోజులు ఎదురు చూడాల్సిందే.ఈ కార్యక్ర మంలో ఆర్డీవో చిన్నయ్య ఎమ్మార్వో ఎమ్మార్వో లక్ష్మీదేవి ఎన్హెచ్ మరియు ఆర్ అండ్ బి అధికారులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దుతాం

**అన్నమయ్య జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి మధుసూదన్**



**రాయచోటి ఏప్రిల్ 25 ప్రభాతవార్త**

జిల్లా పరిధిలో ఉండే అన్ని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ల అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా నవోదయం 2.వీ ప్రధాన లక్ష్యమైన నాటు సారా రహిత జిల్లాగా అన్నమయ్య జిల్లాను మార్చేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవాలనే అంశాల మీద అన్నమయ్య జిల్లా ప్రొఫెషన అండ్ ఎక్స్చేంజ్ అధికారి మధుసూదన్ హాలో అంశాలపై చర్చించడం జరిగినది, ప్రధానంగా నాటుసారా ప్రభావిత ప్రాంతాలు గల స్టేషన్లు అయిన వాయల్పాడు, మదనపల్లి, మొలకల చెరువు, పీలరు లలో ఎటువంటి చర్యలద్వార నాటుసార రహితంగా మార్చేందుకు తగు సూచనలు ఇవ్వడం జరిగినది. నాటుసారా ప్రభావిత ప్రాంతాలలో పాత నేరస్థులపై నిఘా ఉంచడం, వారిని బైండ్ ఓవర్ చెయ్యడం వంటి అంశాలకు సంబంధించి సంబంధిత స్టేషన్ హౌస్ అధికారులకు ఆదేశాలు ఇవ్వటం జరిగినది. నాటుసారా తయారు చేసే ప్రాంతాలను గుర్తెందుకు డ్రోన్ సాంకేతకతను వినియోగించుకోవాలని సూచించడం జరిగినది. తదుపరి స్టేషన్ వారి పనితీరును కూడ సమీక్షించడం జరిగినది. ఈ సమీక్ష సమావేశంలో ఉమ్మడి జిల్లా డిప్యూటీ కమిషనర్ అయిన జయరాజ్, అసిస్టెంట్ కమిషనర్ అయిన చంద్రశేఖర్‌రెడ్డి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండ్ జోగేంద్ర, జిల్లాస్టేషన్ అధికారులు పాల్గొన్నారు.

## సబ్‌కలెక్టరేట్ దస్త్రాల దహన కేసులో మాధవరెడ్డి అరెస్టు

**మదనపల్లె వైసిపి నాయకుల్లో నెలకొన్న ఆందోళనలు**

**మదనపల్లె, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**



మదనపల్లె సబ్‌కలెక్టరేట్‌లో 9నెలల క్రితం జరిగిన దస్త్రాల దహన కేసులో ప్రధాన నిందితునిగా పేర్కొంటున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రధాన అనుచరునిగా ఉన్న వంకిరెడ్డి మాధవరెడ్డిని ఏట్టకేలకు సిఐడి పోలీసులు అరెస్టు చేశారు. గత ఏడాది జులై నెలలో మదనపల్లె సబ్‌కలెక్టరేట్‌లో రెవెన్యూశాఖకు సంబంధించి 22-ఎ, డికేటి, ప్రభుత్వ భూముల కు సంబంధించిన రికార్డులు దహనం అయిన విషయం తెలిసిందే. అప్పట్లో ఈకేసును చేదించేందుకు స్వయాన డిజిపి, సిఐడి చీఫ్‌లు ప్రత్యేక హెలికాప్టర్‌లో మదనపల్లెకు విచ్చేసి దస్త్రాల దహన కేసును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కేసుకు సంబంధించి అప్పటి పూర్వ ఆర్డీఓ ఎంఎస్ మురళి, సీనియర్ అసిస్టెంట్ గౌతంతేజ్‌ను ముద్దాయిలుగా చేర్చుతూ కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగింది. అయితే ఈ ఘటనలో మాధవరెడ్డిని సూత్రదారిగా పేర్కొంటూ మదనపల్లె వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి సిఐడి పోలీసులు స్వగృహంలో సోదాలు నిర్వహించడం జరిగింది. అప్పటి నుంచి మాధవరెడ్డి పోలీసులకు చిక్కకుండా అజ్ఞాంతోకి వెళ్ళిపోయారు. కొంతకాలం తరువాత హైకోర్టులో ముందస్తు బెయిల్ పొందారు. 9నెలలుగా ముందుస్తు బెయిల్‌పై ఉన్నారు. ఆ బెయిల్‌ను సిఐడి బృందం రద్దు చేయించి తిరుపతి సిఐడి డిఎస్‌పి కొండయ్యానాయుడు, సిఐ చంద్రశేఖర్‌ల ఆధ్వర్యంలో చిత్తూరుజిల్లా రొంపిచెర్లలో రెండురోజుల క్రితం మాధవరెడ్డిని అదుపులోకి తీసుకొని కీలకమైన డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి తిరుపతి సిఐడి కార్యాలయంకు తరలించారు. శుక్రవారం ఆయనను వైద్య చికిత్సల నిమిత్తం తిరుపతి రుయాకు సిఐడి పోలీసులు తీసుకెళ్ళడం జరిగింది. ఎట్టకేలకు దస్త్రాల దహనం కేసులో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరుడైన మాధవరెడ్డిని సిఐడి పోలీసులు అరెస్టు చేయడంతో మదనపల్లె వైసిపి నాయకుల్లో ఆందోళన నెలకొంది. ఇంకా పట్టణంలోని మరికొందరి వైసిపి నాయకులను సబ్‌కలెక్టరేట్ దస్త్రాల దహనం కేసులో అరెస్టు చేస్తారన్న విషయం ప్రచారం జరుగుతోంది. ఏది ఏమైనా సబ్‌కలెక్టరేట్ దస్త్రాల దహనం కేసులో సిఐడి దూకుడు పెంచడంతో పలువురు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఆర్డీఓ ఎంఎస్.మురళి, సీనియర్ అసిస్టెంట్ గౌతంలు అరెస్టు కావడం జరిగింది.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**కమలాపురం ఏప్రిల్ 25 ప్రభాత వార్త**

కమలాపురం నగర పంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్య రెడ్డి రూ.1.31 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం తొలుత రూ.77 లక్షలతో సీసీ రోడ్లు, రూ.30 లక్షల వ్యయంతో చేపట్టిన తాగునీటి పైపులైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన తాగునీటి నూతన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు.అనంతరం కమలాపురం నగర పంచాయతీకి క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా రూ.24 లక్షలతో సమకూర్చిన చెత్తను తీసుకెళ్లే వాహనాలను పచ్చజెండా ఊపి ఎమ్మెల్యే ప్రారంభించారు. అక్కడి నుంచి సామజిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లిన ఎమ్మెల్యే... ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. గతంలో నిర్మించిన ఆస్పత్రి భవనం చిన్నపాటి వర్షానికే కారుతూ, రోగులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వాననీటితో ఆస్పత్రిలో ఔషధాలు పాడవుతున్నట్లు వివరించారు. సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రోగులకు ఎక్స్ రే, ల్యాబ్, ఈసీజీ, మెడిసన్ అందుబాటులో ఉంచడంతో పాటు కుక్కకాటు మందులు, పాము కాటుకు మందులు ఆస్పత్రిలో అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. వైద్యులకు కావలసిన సదు పాయాలు విద్యుత్ జనరేటర్ వచ్చిన రోగులకు వైద్యం ఆసుపత్రి అభివృద్ధికి కావలసిన సదుపాయాల పైన డాక్టర్లతో మరియు సిబ్బందితో హాస్పిటల్ మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి తో ఎమ్మెల్యే చర్చించారు అనంతరం సాధారణ మండల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రామాల్లో తాగునీరు కొరత లేకుండా చుడాలని అధికారులను ఆదేశించారు. మురుగు నీరు రోడ్లపైకి రాకుండా శుభ్రత పాటించాలని, మురుగు కాలువలు లేనిచోట నిర్మాణానికి అంచానాలు రూపొందించాలని అధికారులకు స్పష్టం చేశారు. సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు పార్టీలకు అతీతంగా పంచాయతీల అభివృద్ధి కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు



చెత్తను తీసుకువెళ్ల వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు

## ఉగ్రవాద చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలి

**జనసేన ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం**

**రాజంపేట అర్బన్ ఏప్రిల్ 25 ప్రభాతవార్త**

ప్రశాంత పర్యాటక ప్రాంతమైన కాశ్మీర్లో అక్రమంగా చొరబడి మారణ హోమం సృష్టిస్తున్న ఉగ్రవాదుల చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని పాత బస్టాండు సర్కిల్ సెంటర్లో జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ఉగ్రదాడిని ఖండిస్తూ మృతులకు ఘనంగా నివాళులు అర్పిస్తూ మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస రాజు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద చర్యను దేశంలోని ప్రతి ఒక్కరూ ఖండిస్తున్నారన్నారు. ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్తాన్ కు సైతం సింధు జలాలు తరలింపు నిషేధం, తదితర కార్యక్రమాలను తీసుకున్న నిర్ణయాలు అభినందనీయమన్నారు. పర్యాటకులను మీది ఏ మతం అని, ఏ ధర్మం ఆచరిస్తున్నారని అడిగి మరీ ఉగ్రవాదులు ఘోరంగా కిరాతకంగా చంపడం అమానవీయమన్నారు.ప్రపంచ దేశాలన్నీ నేడు భారతదేశం వైపు చూస్తున్నాయని, ఈ ఉగ్రవాద సంస్థలను అణిచివేయడానికి మేము తోడుగా ఉన్నామని చెప్పి అన్ని దేశాలు ఒక తాటిపైకి వస్తున్నాయన్నారు. మన రాష్ట్రానికి సంబంధించి విశాఖపట్నం వాసి, మరొకరు కావలి వాసి చనిపోవడం బాధాకరమైన విషయం అన్నారు. ఈ దురదృష్టకరమైన ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారందరికీ అంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో కుటమి శ్రేణులు, జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, రాజంపేట పట్టణ యువత, పాల్గొన్నారు.



## రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**పులివెందుల,ఏప్రిల్25, ప్రభాత వార్త:**

రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, రెవిన్యూ అధికారులు నిర్లక్ష్యం చేయడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మే చివరినాటికి రైతుల భూ సమస్యల పరిష్కరించకపోతే వారితో కలిసి ధర్నా చేస్తామని శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం తన నివాసం వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో భూ సర్వే వల్ల చాలామందికి వన్ బి, అడంగల్ రాకపోవడం వల్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరగడం లేదన్నారు. అంతేకాకుండా బ్యాంకులలో రుణాలు కూడా పొందలేకపోతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అధికారులు మాత్రం సదస్సులో వచ్చిన సమస్యలను పరిష్కరించలేదన్నారు. చిన్న చిన్న సమస్యలే పరిష్కరించకపోతే ఎలా అని ఆరోపించారు. ఈ సమస్యను ఆర్డిఓ, జాయింట్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కారం కాలేదన్నారు. తొండూరు, చక్రాయపేట తహసీల్దార్ లు రైతుల సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అధికారులు ఒక నెల జీతం ఆలస్యంగా వస్తే ప్రభుత్వాలపై ఆరోపణలు చేస్తున్నారు. కానీ రైతుల సమస్యలు సంవత్సరాల తరబడి ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో చెప్పాలన్నారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి రైతులను కూర్చోబెట్టుకొని సంతోషపడే విధంగా వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంటరీ కార్యదర్శి బొజ్జా మైసురా రెడ్డి, పట్టణ తెలుగు యువత నాయకులు వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎంపిడిఓ గ్రామసందర్శిని కార్యక్రమం



రాజుపాళెం,ఏప్రిల్25,ప్రభాతవార్త.

మండల పరిధిలోని టంగుటూరు గ్రామ పంచాయితీ లోని కొట్టాల గ్రామం లో శుక్రవారం గ్రామసందర్శిణి కార్యక్రమంలో ఎంపిడిఓ ఏ.వి.రమణారెడ్డి పాల్గోని గ్రామంలో సమస్యలను తెలుసుకున్నారు.ముఖ్యంగా పారిశుద్యం, త్రాగునీరు, అంగన్‌వాడి కేంద్రం పనితీరు, గ్రామీణపాధిహామి పథకం లో చేప ట్టిన పనిని గ్రామంలోని తెలుగుదేశం నాయకులు కడపపార్లమెంటరీ తెలుగు రైతు కార్యనిర్వహక కార్యదర్శి జగన్‌మోహన్‌రెడ్డి,పంచాయితీ కార్యదర్శి బా బుతో కలిసి పరిశీలించారు.గ్రామంలో వేసవి కాలంలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

## ఎస్సార్‌ఐటీలో బీటెక్ ఫేర్‌వెల్ డే

ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:



సాయి రాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం బీటెక్ చివరి ఏడాది విద్యార్థులకు 3వ ఏడాది విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించి ఘనంగా వీడ్కోలు పలికారని ప్రిన్సిపల్ డా.పాండురంగన్‌రవి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇప్పటి వరకు మీ జీవితం మీ తల్లిదండ్రుల మీద ఆధారపడి కొనసాగింది. ఇక మీదట అలా కాకుండా వమీ మీద ఇతరులు ఆధారపడే విధంగా మంచి ఉద్యోగాలు సాధించాలన్నారు. ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి సీనియర్లకు జూనియర్లు ఫేర్‌వెల్‌డే నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి మాట్లాడుతూ జీవితంలో ప్రతి ఫేర్‌వెల్ ఒక కొత్త ప్రారంభానికి ద్వారమని మీ భవిష్యత్తును మంచిగా మలుచుకోవాలన్నారు. వైస్ ప్రిన్సిపల్ హెచ్‌ఓడీలు మాట్లాడుతూ ఈ నాలుగు సంవత్సరాలలో మీకు వచ్చిన అవకాశాలు మీరు ఎదుర్కొన్న సవాళ్లు నేటి సమాజంలో వివిధ రంగాలలో ఒక్కొక్కరి ఆలోచన విధానం ఒక్కో మాదిరిగా ఉంటుందని సమన్వయపరచుకొని మంచి స్థాయికి ఎదగాలన్నారు. చివరి ఏడాది విద్యార్థి సుమంత్ మాట్లాడుతూ ఎస్‌ఆర్‌ఐటీ కళాశాలలో నేను డిప్లొమో మరియు బీటెక్ పూర్తి చేసుకున్నానని ప్రతి ఒక్కరూ వ్యయంగా ఆలోచనతో అభివృద్ధి చెందాలని ఎస్‌ఆర్‌ఐటీ కళాశాలకు మంచి పేరు తెస్తానని ఈ సందర్భంగా అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సీనియర్లు జూనియర్లు నృత్యాలు, పాటలతో సందడి చేశారు.

## మే 10 నుంచి జులై 5కు వాయిదా

కడప లీగల్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:

ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు జాతీయ లోక్ అదాలత్‌ను మే 10వ తేదీ నుంచి జులై 5వ తేదీకి వాయిదా పడినట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా.సి.యామిని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్.బాబాఫక్రుద్దీన్‌లు ఒక ప్రకటనలో తెలిపారు.

## రాయచోటి సబ్ జైలు విజిట్

కడప లీగల్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:

ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా.సి.యామిని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్.బాబాఫక్రుద్దీన్‌లు రాయచోటి సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను విజిట్ చేయడం జరిగింది. రిజిస్టర్లను పరిశీలించారు. లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలిపారు. ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయం, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం తదితర వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. టాయిలెట్లు, వంటి గది, రిజిస్టర్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్ నెంబర్ 15100పై ప్రచారం నిర్వహించారు. ఏవైనా సమస్యలుంటే రాయచోటి మండల న్యాయ సేవాధికార సంస్థ కడపను సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి అడిషనల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ ఎన్.తేజస్విని, రాయచోటి సబ్ జైలు ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ ప్యానల్ న్యాయవాది మరియు ఖైదీలు పాల్గొన్నారు.

## విశేషాలంకారంలో శ్రీ భద్రకాళి అమ్మవారు

చిట్వేలి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:



పాత చిట్వేలి గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శుక్రవారం స్వామి అమ్మవారికి అర్చకులు మృత్యుంజయ విశేష పూజలు నిర్వహించారు. అభిషేకం తదుపరి విశేషాలంకారంలో దర్శనమిచ్చిన కొంగుబంగారుని భద్రకాళి అమ్మవారిని భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. రాహుకాల విశేష పూజలతో పాటు సామూహిక కుంకుమార్చన చేపట్టారు. ఆలయ పెద్దలు భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు.

## సంతాప సభను జయప్రదం చేయాలి

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :

ఆదివారం జరిగే స్పందన సుబ్బరామిరెడ్డి సంతాప సభను జయప్రదం చేయాలని ప్రొద్దుటూరు స్వచ్ఛంద సేవా సంస్థల ఐక్య వేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ నాగదస్తగిరిరెడ్డి, అడ్వకేట్ సి.వి. సురేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో వారు విలేఖరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ చాపాడు మండలం నక్కలదిన్నె గ్రామంలో జన్మించిన శెట్టిపల్లె సుబ్బరామిరెడ్డి డిగ్రీ పూర్తి చేసిన అనంతరం ప్రొద్దుటూరు కు మారి స్పందన స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసి సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి స్పందన సుబ్బరామిరెడ్డి గా ప్రసిద్ధి చెందారని వివరించారు. ముఖ్యంగా మైదుకూరు రోడ్డు, తదితర ప్రాంతాల్లో ఆయన ఎన్నో చెట్లను నాటి వాటిని సంరక్షించి ప్రయాణీకులకు, బాటసారులకు ఎండ నుంచి ఉపశమనం కల్పించారని గుర్తు చేశారు. ప్రొద్దుటూరు పేరును స్వచ్ఛంద సేవా కార్యక్రమాల ద్వారా తెలుగు రాష్ట్రాల్లో వినిపించేలా చేశారని తెలిపారు. ఆదివారం పట్టణంలోని అరవిందాశ్రమంలో ఈ సభ జరుగుతుందని తెలిపారు. ఆదివారం పట్టణంలోని అరవిందాశ్రమంలో జరిగే అటువంటి గొప్ప వ్యక్తి సంతాప సభలో ప్రొద్దుటూరు ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు స్వచ్ఛంద సేవా సంస్థల ఐక్య వేదిక ప్రతినిధులు డాక్టర్ మురుకూటి సూర్యనారాయణ రెడ్డి (మురుకూటి ట్రస్ట్), శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి (స్పందన, శివోహం), గజ్జల వెంకటేశ్వర రెడ్డి (స్పందన), విష్ణు నారాయణ (శివోహం) పాల్గొన్నారు.

## పత్తూరు మాజీ సర్పంచ్ పిచ్చి నాయుడు మృతి

ఖాజీపేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:



పత్తూరు మాజీ సర్పంచ్ సారే పిచ్చినాయుడు గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో తీవ్రంగా బాధపడుతున్నాడు. హైదరాబాద్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో కొంత కాలం పాటు చికిత్స పొందారు. తిరిగి ఇంటికి వచ్చి దైనందిన కార్యక్రమాల్లో చురుగ్గా ఉండటంతో అందరూ ఆరోగ్యం కుదుటపడి కోలుకున్నాడు అని అనుకున్నారు. కానీ విధి వక్రీకరించి క్యాన్సర్ తిరగబెట్టడంతో కోలుకోలేక శుక్రవారం నాడు తుదిశ్వాస విడిచారు. సారే పిచ్చి నాయుడు లేదా పత్తూరు పిచ్చి నాయుడు అంటే మండల రాజకీయాల్లో సుపరిచితమైన పేరు. దూకుడుగా ఉంటూ తెలుగుదేశం పార్టీకి విశేష సేవలు అందించిన నాయకుడు. తన రాజకీయ ప్రస్థానంలో తెలుగుదేశం పార్టీకి విశిష్ట సేవలు అందించారు. 1983 తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగు దేశం పార్టీలో ఉంటూ కరుడుగట్టిన తెలుగుదేశం కార్యకర్తగా పనిచేశారు. పార్టీ విజయం కోసం ఎంతో కృషి చేశారు. పత్తూరు పంచాయతీ అభివృద్ధికి తన వంతు కృషి చేశారు. ఆయన మృతి చెందడం పార్టీకి తీరని లోటుగా పేర్కొంటూ టీడీపీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

## ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ ర్యాలీ

దువ్వూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:




పహల్గాంలో ఉగ్రవాదులు చేసిన దాడిని ఖండిస్తూ మండల కేంద్రమైన దువ్వూరులో ముస్లింలు ర్యాలీ ఖండించారు. ఉగ్రవాదులను కాశ్మీర్ కొండల్లో ఉరి తీయాలని, దేశంలో కులమాతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సంతోషంగా గడపాలని అన్నారు. అమాయకుల ప్రాణాలను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను తరిమి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన వారు 28 మంది కాగా అందులో వారికి సహాయ సహకారాలు అందించిన వారు 15మంది దాకా ముస్లింలు చనిపోవడం జరిగిందన్నారు. అనంతరం దువ్వూరులో మానవహారంగా ఏర్పడి మరణించిన అమాయకుల కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు ప్రధాన మసీదు మౌలానా అబ్దుల్ కరీం, బిలాల్ మస్జిద్ ఇమామ్ సాబ్, హాఫీసాబ్ ఆరీఫ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## మలేరియాపై అవగాహన

దువ్వూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ మలేరియా దినోత్సవం సంధర్భంగా డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ హేమలత, డాక్టర్ వికసితల ఆధ్వర్యంలో మలేరియా అంతం మనతోనే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్థానిక మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా మలేరియా దినోత్సవంగ జరుపుకుంటామని, మలేరియా వ్యాధి నిర్మూళణ, ప్రజలలో ఈ వ్యాధి పట్ల అవగాహణ కలిపించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని సూచించారు. ఇంటి చుట్టూ నీరు పేరుకుపోకుండా, నిల్వ ఉంచకుండా నీటిని తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ విజయకుమారి, ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్, హెల్త్ సూపర్‌వైజర్ సువర్ణ, శాంతకుమారి, శివగంగరాజు, వీరాంజినేయులు మరియు ఆసుపత్రి సిబ్బంది, ఏఎన్‌ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

చిట్వేలి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:



అంగన్వాడి సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి చేరవేసి వెంటనే పరిష్కరించాలని ఏపీ ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ అనుబంధ సంఘం) డిమాండ్ చేశారు. ఈ మేరకు చిట్వేలి ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ వసుంధరమ్మకు సమస్యలు గూర్చి వినతి పత్రం అందించారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్లు పనిచేయడం లేదన్నారు. జీతభత్యాలను పెంచాలని కోరారు. అంగన్వాడీ సెంటర్లకు ఇచ్చే అద్దెను పెంచాలన్నారు. సెంటర్లకు అందించే పౌష్టికాహారాన్ని రేషన్ షాప్ ద్వారా సరఫరా చేయాలని కోరారు. అంగన్వాడి సిబ్బందికి ప్రభుత్వం జీవిత బీమా కల్పించాలని వారు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు సరోజనమ్మ,ప్రాజెక్టు కార్యదర్శి లక్ష్మీదేవిలు పాల్గొన్నారు.

## ఉగ్ర దాడి పిరికిపంద చర్య

కడప కార్పొరేషన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:



జమ్మూ కాశ్మీర్లో పహల్గాంలో అమాయక పర్యాటకులపై జరిగిన అమానుష ఉగ్రదాడిని పిరికిపందల చర్య అని అచలానంద ఆశ్రమ పీఠాధిపతి స్వామి విరజానంద, చిన్నాయామిషన్ జిల్లా ఇన్చార్జి తురియానంద స్వామి లు అన్నారు. హిందూ జేపీసీ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్‌లో పహల్గావ్ లో విచక్షణారహితంగా కాల్పులకు తెగబడి హిందువులను కాల్చి చంపిన ఉగ్ర మూకలను తుది ముట్టించాలని కోరుతూ.. అలాగే మరణించిన హిందూ బంధువుల ఆత్మకు శాంతి కలగాలని కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ కడప కోటిరెడ్డి కూడలి నుంచి సెవెన్ రూల్స్ కూడాలి వరకు కొవ్వొత్తులతో శాంతియుత నిరసన ర్యాలీ ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమాయకులైన హిందూ పర్యాటకులపై విచక్షణా రహితంగా కాల్చి చంపిన ఉగ్రవాదులను భద్రతా దళాలు వేటాడి మట్టుపెట్టాలని కేంద్రాన్ని కోరారు. ఈ దారుణ ఘటన మనం ఊహించని విధంగా కుటుంబాల హృదయాలను కలిసి వేసిందన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి నాయకులు రామ్ మహేష్ చెన్నకృష్ణారెడ్డి, మనోహర్ రెడ్డి, మమత, బిజెపి జిల్లా అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి, బాలకృష్ణ యాదవ్, కందుల మురళీమోహన్ రెడ్డి, బొమ్మనా విజయ్, బత్తల పవన్ కుమార్, చాగలమర్రి ఓబులేసు, సురేంద్ర, ప్రవీణ్, టిడిపి నాయకులు సుదర్శన్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, జనసేన నాయకులు జివి రమణ, హిందువులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ నిర్వహించిన ఎస్ఐ

రామసముద్రం ఏప్రిల్ 25 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలోని కర్ణాటక భార్డర్ లో వాహనాలు తనిఖీ నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం కర్ణాటక భార్డర్ నుంచి వచ్చే వాహనాలను తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ వాహన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులు లేదా వాహన యజమానిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనం నడపాలన్నారు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై రవికుమార్ తెలిపారు.మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడితే ఎంతటి వారినైన ఉపేక్సించమన్నారు. వాహనాలు తనిఖీ లో పాల్గొన్నా ఎస్సై రవికుమార్,కానిస్టేబుల్ పురుషోత్తం పాల్గొన్నారు.

## కత్తి తో దాడి చేసి గాయపరిచిన వ్యక్తి అరెస్ట్

బద్వేలు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



ఈనెల 23వ తేదీ బద్వేల్ లోని నెల్లూరు రోడ్ లోని భారత్ పెట్రోల్ బంకు వద్ద కత్తి తో దాడి చేసి గాయాలు కలగజేసిన విషయం విధితమే. కాగా సదరు ముద్దాయి కడప టౌన్, రామాంజనేయ పురం, సుందరయ్య కాలనీ కి చెందిన గగ్గుటూరు సయ్యద్ దస్తగిరి అను వ్యక్తిని అరెస్టు చేసి కోర్టు నందు హాజరపరచగా, కోర్టు వారు ముద్దాయికి 14 రోజులు రిమాండ్ నిమిత్తం కడప సెంట్రల్ జైల్ పంపినట్లు సిఐ రాజ గోపాల్ , స్టేషన్ ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

# మోలాలి సేవలు అభినందనీయం





బద్వేల్ అర్బన్ ఏప్రిల్ 25 ప్రభాత వార్త :

వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఎస్కేబి బ్రాయిలర్ చికెన్ సెంటర్ మోలాలి తన మానవత్వాన్ని చాటుకొని ఒక నెల రోజులపాటు చలివేంద్రం వద్ద మంచినీటిని ఏర్పాటు చేయడమే కాకుండా ప్రతి శుక్రవారం 4,00 మందికి పైగా మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని మోలాలి చేపట్టడం సంతోషకరమని శ్రీ కోదండరామస్వామి దేవాలయం అధ్యక్షులు పేర్ల జనార్దన్ రావు, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి సుబ్బారావు, చెన్నంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పబ్బతి చక్రపాణి, తో పాటు పలువురు అన్నారు, శుక్రవారం మైదుకూరు రోడ్డు మంచినీటి చలివేంద్రం వద్ద సుమారు 400 మంది పైగా మోలాలి సహకారంతో మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించిన మోలాలికి పలువురు శాలువాతో సత్కరించి వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు, అనంతరం వారు మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని రెండు చలి వేంద్రాల వద్ద ఒక నెల రోజులు పాటు మంచినీటి ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి శుక్రవారం ప్రజలకు మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ఎస్కేబి బ్రాయిలర్ చికెన్ యాజమాని మోలాలి ఏర్పాటు చేయడం సంతోష కరన్నారు మరికొందరు దాతల ముందుకొచ్చి వేసవి తాపాన్ని నివారించేందుకు మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు, అనంతరం మోలాలి సేవలను వారు కొనియాడారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు అనుమల శెట్టి సిద్దయ్య, నేలపాటి వెంకటసుబ్బయ్య, జొన్నలగడ్డ సుధాకర్ పలువురు పాల్గొన్నారు.

## పహల్గాం ఉగ్ర దాడిని నిరసిస్తూ మానవ హారం




బద్వేల్ అర్బన్ ఏప్రిల్ 25 ప్రభాతవార్త

పహల్గాం ఉగ్ర దాడిని నిరసిస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం దాడిలో మృతులకి సంతాప సూచకంగా మానవ హారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ సమన్వయకర్త బసవిరమేష్, ప్రోగ్రాం కమిటీ నెంబర్ కమిటీ మెంబర్ తోట బాలచంద్రుడు లు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు నాలుగు రోడ్ల కూడలిలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అలాగే ఉగ్ర ముఖాను అంతం చేసి చనిపోయిన వారి ఆత్మకు శాంతి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నగిరి నరసయ్య , భాష, సుబ్బరాయుడు, శంకరయ్య, సుభాన్ ,సతీష్ ,వీర మహిళలు వెంకట సుబ్బమ్మ, రెహనా, లక్ష్మీదేవి ,సుధారాణి ,వెంకటమ్మ ,సుజాత ,సావిత్రి మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ ప్రణాళికపై మండల స్థాయి సమావేశం



పెండ్లిమర్రి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:

ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వ్యవసాయాధికారి మరియు వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆధ్వర్యంలో పెండ్లిమర్రి మండల వెలుగు కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ, వెలుగు, వ్యవసాయ శాఖ సిబ్బందితో కలిసి సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ కార్యాచరణలో భాగంగా అన్ని శాఖలు కలిసి సమన్వయంతో ప్రకృతి వ్యవసాయాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలో కార్యాచరణ రూపొందించి వాటికి అనుగుణంగా ప్రకృతి వ్యవసాయం ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. అదే విధంగా పీఎండీఎస్, ఏటీఎం, ఏ గ్రేడ్, కాంపాక్ట్ బ్లాక్స్, ఘన, ద్రవ, జీవామృతంపై గ్రామ స్థాయి ప్రణాళికలో భాగంగా విస్తృతంగా రైతులకు కల్పించాలన్నారు. మండల వ్యవసాయాధికారి ఓబులేసు మాట్లాడుతూ రసాయనాలు పురుగు మందులు విచ్చలవిడిగా వాడడం ద్వారా వాతావరణం కలుషితమై మనం తీసుకుంటున్న నీరు గాలి చెడిపోయి వాటితో మన ఆరోగ్యాలు దెబ్బతినడం జరుగుతుందన్నారు. వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ బాల స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించి కిచెన్ గార్డెన్స్ వేసుకోవాలని మంచి ఆరోగ్యమైన ఆహారాన్ని అందరికీ అందించాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ మండల టీం లీడ్ సందీప్ మాట్లాడుతూ ప్రస్తుత మండల ప్రకృతి వ్యవసాయ ప్రగతిని మరియు సంస్థ ఖరీఫ్ ప్రణాళికలో భాగంగా చేసే కార్యక్రమాలను తెలిపారు. ఈ సమావేశంలో ఉత్తమ ప్రకృతి వ్యవసాయ రైతులు నాగేశ్వర్‌రెడ్డి, గౌతంలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం వసంతకుమారి, మాస్టర్ ట్రైనర్ గంగిరెడ్డి, వీపీఏ, వీహెచ్‌ఏ, వీఓఏలు మరియు యూనిట్ ఇన్ ఛార్జెస్, ఐసీఆర్‌పీలు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాలపై జాగ్రత్తలు



కలికిరి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:

కలికిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో అగ్నిమాపక సిబ్బంది శుక్రవారం అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ఆ సమయంలో అగ్ని ఆర్పే పరికరాలను ఎలా ఉపయోగించాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.వై.పవన్‌కుమార్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ షేక్ మస్తాన్, ఫైర్ సిబ్బంది నాగిరెడ్డి, వెంకటరమణ, చైతన్య మరియు ఆసుపత్రి వైద్యులు, నర్సులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి కి ప్రత్యేక పూజలు

రామసముద్రం ఏప్రిల్ 25 ప్రభాతవార్త

మండలం పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ తిరుమలరెడ్డిపల్లె గ్రామం లో వెలిసిన గ్రామదేవత మారేమ్మ ఆలయంలో శుక్రవారం పర్వదినం రోజున ఆలయం ముఖ ద్వారం దగ్గర పచ్చని తోరణాలు కట్టి ఆలయ శుద్ధి చేసిగ్రామ దేవత మారేమ్మ కి పలురకాల పుష్పాలు, వేపాకుతో అలంకరణ చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు అర్చన లు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు . అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

## మద్యం సేవించి వాహనాలు అడిగితే చర్యలు తప్పవు

బద్వేలు, ఏప్రిల్ 25 , ప్రభాతవార్త

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని బద్వేల్ అర్బన్ సిఐ రాజగోపాల్, ఎస్ఐ సత్యనారాయణ లు తెలిపారు. బద్వేల్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన నలుగురు ముద్దాయిలను బద్వేల్ కోర్టు నందు హాజరు పరచగా వారిలో ఇద్దరికీ పదివేల రూపాయలు జరిమానా, మరో ఇద్దరికి రెండు రోజులు జైలు శిక్ష ను జడ్జి ముకేష్ కుమార్ విధించినట్లు తెలిపారు. కావున వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపరాదని అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## 8మంది స్మగ్లర్లు అరెస్టు

12 ఎర్రచందనం దుంగలు, ఒక మోటారు సైకిల్ స్వాధీనం



రాయచోటి ఏప్రిల్ 25 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా వీరబల్లి అటవీ పరిధిలో 8మంది ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేసి వారి నుంచి 12 ఎర్రచందనం దుంగలతో పాటు ఒక మోటారు సైకిల్ ను టాస్క్ ఫోర్స్ పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ఎర్ర చందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ (ఆర్‌ఎస్‌ఏఎస్‌టీఎఫ్) హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ శ్రీ జి. బాలిరెడ్డి మార్గనిర్దేశత్వం లో ఆర్ ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ ఎస్ ఐ విశ్వనాధ్ టీమ్ స్థానిక ఎఫ్బీఓ అనిల్ కుమార్ తో కలసి గురువారం నుంచి అన్నమయ్య జిల్లా వీరబల్లి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. శుక్రవారం ఉదయం క్వారీ పాయింట్ వద్ద కొంతమంది వ్యక్తులు, ఒక మోటారు సైకిల్ తో కనిపించారు. వారిని పోలీసులు సమీపించే సరికి వాళ్ళు పారిపోవడానికి ప్రయత్నించారు. దీంతో అప్రమత్తమైన టాస్క్ ఫోర్స్ పోలీసులు వారిని చుట్టుముట్టి పట్టుకున్నారు. చుట్టుపక్కల వెతకగా సమీపంలోని 12 ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టిబడిన వారిని తమిళనాడుకు చెందినవారు గా గుర్తించారు. వారిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించగా వారిని డీఎస్పీలు శ్రీ శ్రీనివాసులు రెడ్డి, శ్రీ షరీఫ్ లు విచారించారు. ఎస్ ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## 21 మంది గ్రామ రెవెన్యూ అధికారులు బదిలీ

మదనపల్లె, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :

మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోని 21మంది గ్రామ రెవెన్యూ అధికారులను డిప్యుటేషన్‌పై బదిలీ చేస్తూ సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ ఆదేశాలు జారీ చేశారు. పట్టణంలోని రామారావుకాలని సచివాలయానికి కళ్యాణిని డిప్యుటేషన్‌పై బదిలీ చేశారు. అదే విధంగా నక్కలదిన్నె వార్డు రెవెన్యూ సెక్రటరీ స్వర్ణలతను అదే సచివాలయంకు నియామకం చేశారు. శివశంకర్‌ను గాంధీపురం సచివాలయంకు డిప్యుటేషన్‌పై నియామకం చేశారు. మునిస్వామి నాయక్‌ను ఎస్‌బిఐ కాలనీకి, జాన్సన్ ప్రదీప్‌కుమార్‌ను సిటిఎం నుంచి తంబళ్లపల్లె మండలం రేణిమాకులపల్లె, నారాయణనుకోళ్ళబైలు, పొన్నూటిపాలెం నుంచి అంకిశెట్టిపల్లెకు, మహేష్‌ను చీకలుబైలు నుంచి బసినికొండ-1,2కు రేవతిని కొత్తపల్లె-3నుంచి సిటిఎం-1కు, నాగరాజును కొత్తపల్లె-2నుంచి సిటిఎం-2కు,శివశంకర్‌ను కొళ్ళబైలు-1నుంచి పోతబోలుకు, రామక్రిష్ణను రంగసముద్రం-1నుంచి మదనపల్లె రూరల్ కొత్తపల్లె-1,2కు, నాగేశ్వర్‌రావు నిమ్మనపల్లె మండలం ముష్టూరు-1నుంచి మదనపల్లె వలసపల్లెకు, సుజాతను బొమ్మచెర్వునుంచి కోళ్ళబైలు-1,2కు వసంతకుమారిని కొత్తవారిపల్లె నుంచి బొమ్మనచెర్వుకు, శ్రీనివాసులను వలసపల్లె నుంచి చీకలుబైలుకు, చంద్రయ్య కొత్తపల్లె-1,2 నుంచి కొత్తపల్లె-3కి ప్రసాద్ కొండామర్రిపల్లె నుంచి పెంచుపాడుకు, సంధ్య అంకిశెట్టిపల్లెనుంచి పొన్నూటిపాలెం-1,2, ప్రవీణ్‌కుమార్ పోతబోలునుంచి బికెపల్లికు, విజ్ఞాన్‌ను బసినికొండ-1,2నుంచి కొండామర్రిపల్లెకు, మస్తాన్‌ను బికెపల్లి నుంచి ముష్టూరు-1కు డిప్యుటేషన్‌పై బదిలీ చేశారు.

## పహల్గామ్ ఉగ్రవాద దాడులు పిరికి పంద చర్య

సిద్ధవటం ఏప్రిల్ 25 ప్రభాతవార్త :

జమ్మూకాశ్మీర్ పహల్గామ్‌లో పర్యటకులపై ఉగ్రవాదులు దాడులకు పాల్పడం పిరికిపంద చర్య అని జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు సమన్వయ కర్త అతికారి క్రిష్ణ అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ లో బుధవారం జరిగిన దారుణ ఘటనపై దేశమంతా తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది.అమాయక యాత్రికులపై తీవ్రవాదులు జరిపిన కాల్పుల్లో 28 మంది ప్రాణాలు కోల్పోవడం తీవ్ర చింతన కలిగిస్తోంది. ఈ దుశ్చర్యను ఖండిస్తూ, సిద్ధవటం మండలం మాధవరం 1 గ్రామపంచాయతీ శుక్రవారం సాయంత్రం జనసేన పార్టీ రాజంపేటపార్లమెంటు సమన్వయ కర్త అతికారి క్రిష్ణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాల్గొని కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.మాధవరం1 గ్రామ పంచాయతీలోని పార్వతీపురం గ్రామం శ్రీ భద్రావతి భావనారాయణ గుడి వద్ద నుండి మాధవరం1 బస్టాండు వరకు భారీ ర్యాలీ జరిగింది. అనంతరం మానవ హారం కార్యక్రమం నిర్వహించారు. ఈ ర్యాలీలో వందలాదిమంది ప్రజలు పాల్గొన్నారు. చేతుల్లో కొవ్వొత్తులు, దేశభక్తి నినాదాలు మ్రోగిస్తూ ఊరేగిన వారంతా అమరులైన యాత్రికులకు అంజలి ఘటించారు. "ఉగ్రవాదులు డౌన్ డౌన్", "ఉగ్రవాదానికి అంతం చేయాలి. "ముష్కరులను ఉరితీయాలి" అంటూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీకి మహిళలు, యువత, చిన్నారుల సహా అన్ని వయసులవారు పెద్ద సంఖ్యలో హాజరై తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా అతికారి క్రిష్ణ మాట్లాడుతూ "జమ్ము కాశ్మీర్లో పర్యాటక వృద్ధిని అడ్డుకునేందుకు, భవిష్యత్తులో జరగనున్న అమర్నాథ్ యాత్రను నిలిపివేయాలనే కుట్రపూరిత ప్రయత్నంలో భాగంగా ఈ అఘాయిత్యాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకట సుబ్బయ్య పార్లమెంట్ ఉపాధ్యక్షుడు పుత్త రామచంద్రయ్య సిద్ధవటం సర్పంచ్ ప్రతినిధి భవనాసి ఓబులయ్యఉప సర్పంచ్ హిధాతుల్లా పి గంగయ్య విజయ్ ఎన్నార్టై చంద్ర జనసేన కూటమితలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## సర్టిఫికెట్స్ పోయినవి

ఎర్ర గొల్ల హరికృష్ణ తండ్రి: వై సుబ్బరాయుడు ఇంటి నెంబర్: 9/85 బుసిరెడ్డిపల్లి, వీరపునాయనపల్లె (మం) వైఎస్ఆర్ కడప (జిల్లా) ఏ.పీ., బుసిరెడ్డిపల్లి నుండి వీరపునాయన పల్లె( మం) కు బైక్ లో పోతుండగా నా S.S.C మార్క్ లిస్ట్ మరియు టి.సి., ఒరిజినల్స్ పోయినవి రోల్ నెంబర్:1722118738 దొరికిన వారు పై అడ్రస్ కు తెలియజేయగలరు.

## కళాశాల విద్యార్థులకు అవార్డులు



కురబలకోట ఏప్రిల్ 25 ప్రభాతవార్త

విశ్వం ఇంజినీరింగ్ కళాశాల, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ (డిఈని) విభాగానికి చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఎం. గోపీ, కె. షబ్బీర్ అహమ్మద్, కె. రెడ్డి హిమజ, ఎం. అపర్ణ, కె. నవీన్ కుమార్ రూపొందించిన "Safe Step Ð A Smart Mobility Solution for the Visually Impaired" అనే ఆవిష్కరణకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (APSCHE) నుండి రాష్ట్రస్థాయి అవార్డు లభించింది. ఈ గౌరవనీయ అవార్డును APSCHEని వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ కె రామ్మోహన్ రావు స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమం నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరులో ఘనంగా నిర్వహించబడింది అని కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. రమణా రెడ్డి తెలిపారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి అవార్డుతో గౌరవించిన APSCHEని మరియు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నాగార్జున విశ్వవిద్యాలయానికి విశ్వం ఇంజినీరింగ్ కళాశాల ధన్యవాదాలు తెలుపుతోంది.

## మిట్స్‌లో మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు



కురబలకోట ఏప్రిల్ 25 ప్రభాత వార్త

మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ నందు మాదకద్రవ్యాల దుర్వినియోగం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కృష్ణ కిశోర్ ఆర్ వి, అసిస్టెంట్ డైరెక్టర్, దివ్యంగుల విభాగము అన్నమయ్య జిల్లా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల నిర్లక్ష్యమో, దుర్మార్గుల స్వార్థమో, కారణమేదైతేనేం! యువతను మత్తుమేఘాలు కమ్మేసుకుంటున్నాయి అని, చాటుమాటు అంగళ్లు దాటుకొని పాఠశాలలు కళాశాలల ప్రాంగణాలకు మాదక ద్రవ్యాలు విస్తరిస్తున్నాయి అని అన్నారు. దీంతో ఎక్కడి నుంచి ఏ మాదకద్రవ్యం తమ పిల్లలపై విరుచుకు పడుతుందోనని తల్లిదండ్రుల గుండెలు బిక్కు బిక్కు మంటున్నాయి అని, తెలిసో తెలియకో ఒకసారి మాదకద్రవ్యాల రుచి మరిగితే అవి వ్యసనంలా మెదళ్లకు అంటుకుపోతే, పిల్లల భవిష్యత్ అంధకారంలో పడిపోతుంది అని ఆవేదనతో వెల్లడించారు. సరదాగా సిగరెట్లు, మద్యంతో మొదలవుతూ డ్రగ్స్ తీసుకోవడం వరకు ఇది దారితీస్తోంది అని, డ్రగ్స్ మనకు మనం మన జీవితాల్లోకి ఆహ్వానించుకునే మహమ్మారి అని అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కమల్ బాషా, యెన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ద్వారా ఆదుకోవాలి

### రాష్ట్ర కార్యదర్శి మిద్దె వెంకట రమణ,



మైదుకూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:

చిన్న పరిశ్రమల శాఖ మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాసులు కడప పట్టణమునకు విచ్చేసిన సందర్భంగా పోగు వెంకటేశ్వర్ రావు వర్గానికి చెందిన ఏపి.ఎం.ఆర్.పి.ఎస్. రాష్ట్ర కార్యదర్శి మిద్దె వెంకట రమణ మంత్రిని గౌరవ ప్రదంగా కలెక్టర్ రేట్ సభా భవనం లో కలవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రితో మాట్లాడుతూ ఎసి.సి.కులం లో వెనుకబడిన నిరు పేదలు మరియు నిరుద్యోగులకు పరిశ్రమల శాఖ ద్వారా మమ్ములను ఆదుకొని ఉపాధి, అభివృద్ధి,పరచవలసిందిగా కోరుచూ ప్రభుత్వ పథంగా ఆదుకోవాలని కోరినట్టు తెలిపారు.

## వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలి

వాల్మీకిపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :




అవగాహన కల్పిస్తున్న డాక్టర్

అందరి సహకారంతో మలేరియా వ్యాధిని తరిమి కొడుదామని మండల వైద్యాధికారి జులేఖ బేగం అన్నారు. శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గ్రామస్థుల సమావేశం నిర్వహించి, వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు మలేరియా వ్యాధి వ్యాప్తి, దాని లక్షణాలు, నివారణ గురించి ప్రజలకు వివరించారు. ప్లేస్మోడియం అనే పరాణ్ణజీవి వల్ల వస్తుందని ఆడ ఏనా ఫీలిస్ దోమ ద్వారా వ్యాప్తి చెందుతుందని అన్నారు. ప్లేస్మోడియంను కలిగిఉన్న దోమ మానవున్ని కుట్టడం వల్ల 14రోజుల తరువాత తీవ్ర చలి, జ్వరం, వికారం,వాంతులు, నీరసం, ఒళ్లునొప్పులు, వొళ్లంత చమటలు పట్టడం, తలనొప్పి, కళ్ళు తిరగడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. రక్త పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారణ చేయవచ్చునని సూచించారు. అందరం కలిసి కట్టుగా లక్ష్యం పెట్టుకుంటే 2030 నాటికి మలేరియా వ్యాధిని దేశం నుంచి తరిమివేయచ్చునని సూచించారు అంతకు మునుపు వైద్యసిబ్బంది చింతపర్తి పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి, మలేరియా నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సన అయిష, ఆయుష్ వైద్యులు కిరణ్బాబు, సిబ్బంది ఇందిర, భానుబి, నాగిరెడ్డి, ఆశాకార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉచిత ఖత్నాను సద్వినియోగం చేసుకోవాలి

వాల్మీకిపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:

స్థానిక నాయక్వీధిలోని మకాను వద్ద శనివారం ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత ఖత్నా కార్యక్రమం నిర్వహించబడుతుందని శుక్రవారం నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరానికి ప్రముఖ వైద్యులు మస్తాన్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమాన్ని ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఖత్న చేసుకున్న పిల్లలకు మందులు, విసనకర్రలు, నెయ్యి, గోధుమపిండి, రాగి పిండి, మజ్జిగ తదితర వస్తువులను ఉచితంగా అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొనే పెద్దలకు మకాను వద్ద ఉదయం భోజన సదుపాయాలు ఏర్పాటు చేశామని, ఈ అవకాశాన్ని ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలని వారు షకోరారు మరిన్ని వివరాలకు సెల్నెంబర్లు 9885937860, 9441407624లను సంప్రదించాలని వారు కోరారు.

## కొవ్వొత్తుల ర్యాలీ

పీలేరు ఏప్రిల్ 25 ప్రభాతవార్త:

దేశంలో అంతర్భాగమైన జమ్మూ కాశ్మీర్లో విహారయాత్ర కెళ్ళిన యాత్రికులను పాకిస్తాన్ ఉగ్రవాదం ముస్కూలు అతికిరాతకంగా బట్టలు విప్పి మరి చూసి కాల్చివేయడం బాధాకరమైన విషయం ఇటువంటి అనైతికమైన చర్యలు ప్రపంచంలో ఎక్కడ జరిగిన ఖండించడానికి భారతదేశం ఏకమై ప్రపంచాన్ని ఒక తాటిపై నడిపిస్తారాని తెలుపుతూ పహల్ గా మృతులు ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ అన్నమయ్య జిల్లా పీలేరు గ్రామం శ్రీ చౌడేశ్వరి నగర్ వాసులు కొవ్వొత్తుల ర్యాలీని కాలనీ అంతా తిరిగి అమ్మవారి ముందు వెలిగించి వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు.



## ఎస్ఆర్ఐటీ విద్యార్థికి ఇన్నోవేషన్ అవార్డు-2025

ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:



సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల బీటెక్ ఈసీఈ 3వ ఏడాది విద్యార్థి కె.బాలస్వామిరెడ్డి ఏపీ స్టేట్ కౌ న్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్‌కు వరల్డ్ ఇంటలెక్టుల్ ప్రాపర్టీ డే సందర్భంగా క్రియేషన్ ఆన్ హుమనాయిడ్ రోబోట్‌కు గాను గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా ఇన్నోవేషన్ అవార్డు, ప్రిన్సిపల్ మరియు ఈసీఈ హెచ్ఓడీ డా.శివ సమక్షంలో యూనివర్సిటీ వారిచే అవార్డును అందుకోవడం జరిగిందని ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వరరెడ్డి, హెచ్ఓడీలు, అధ్యాపకులు అభినందించారు.

## మర్రికుంటపల్లెకు ఆధార్ సెంటర్ మంజూరు

కలికిరి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:

కలికిరి మండలం మర్రికుంటపల్లె పంచాయతీ సచివాలయానికి రాష్ట్ర ప్రభుత్వం ఆధార్ సెంటర్‌ను మంజూరు చేసినట్లు ఎంపీడీవో భానుమూర్తిరావు తెలిపారు. మండలంలోని పంచాయతీల్లో ప్రజలు, పిల్లలు సమస్యను దృష్టిలో ఉంచుకొని వారికి తక్షణమే ఆధార్ కార్డు మంజూరు, మార్పులు, చేర్పులు, చిన్న పిల్లలకు ఆధార్ అప్‌డేట్ చేయడం నిమిత్తం ప్రజలు ఎలాంటి సమస్యలు పడకుండా మర్రికుంటపల్లె సచివాలయానికి జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆధార్ సెంటర్‌ను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

## ప్రజా పరిష్కార వేదిక అర్జీలపై ప్రత్యేక దృష్టి



కలికిరి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:

మండలంలోని 14 పంచాయతీల్లో రెవెన్యూ సమస్యలపై ప్రజా పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరిస్తున్నట్లు తహసీల్దార్ మహేశ్వరీభాయ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ ప్రజా పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామంలో క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. దీంతో తహసీల్దార్ మహేశ్వరీభాయ్ కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజా పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి రైతుల సమస్యలు పరిష్కరించడం జరుగుతున్నది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైనా రెవెన్యూ సమస్యలుంటే నేరుగా అర్జీల రూపంలో ఇస్తే వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. రీ సర్వేలో తమ భూములకు చెందిన రికార్డులు రైతులు అందుబాటులో పెట్టుకొని రీ సర్వేలో అవకతవకాలు జరగకుండా ప్రజలు రెవెన్యూ సిబ్బందికి సహకరించి వారి భూములు రికార్డులు సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నారు. మర్రికుంటపల్లెలో పంచాయతీలోని ప్రజలు, రైతులు రీ సర్వే సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ తెలిపారు.

## మతమార్పిడికి సంబంధించిన సభలు కాదు

పులివెందుల,ఏప్రిల్25, ప్రభాత వార్త :



పులివెందులలో మే 5, 6 ,7,వ తేదీలలో నిర్వహించే రక్షణ సువార్త సభలను విజయవంతం చేయాలని ఫ్లెక్సీలు రింగ్రోడ్డు చుట్టూ ఏర్పాటు చేశామే కానీ అవి మత మార్పిడి సంబంధించిన ఫ్లెక్సీలు కాదని పులివెందుల పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రశాంత్, సభ్యులు ఉదయ్ కుమార్, దేవ రాజ్, డేవిడ్ రాజ్, అశోకులు అన్నారు. శుక్రవారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, మతమార్పిడికి సంబంధించినవి కావని శాంతి మార్గము ఏసుక్రీస్తు లోకమునకు శాంతిని ప్రబోధించే సూక్తులు మాత్రమే ఏర్పాటు చేశామన్నారు. కొంతమంది పార్టీల నాయకులు మతమార్పిడులకు సంబంధించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు. అవి మతమార్పిడి సంబంధించిన కాదని కేవలం రక్షణ సువార్త సభలకు సంబంధించిన ఫ్లెక్సీలు మాత్రమే ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అశోకు పులివెందుల చర్చి పాస్టర్లు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత కల్పించడమే ఆర్‌హెచ్‌బిఎంఎస్ఎస్ లక్ష్యం

సుండుపల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:




మండల పరిధిలోని మండల సమాఖ్య మీటింగ్ హాల్‌లో ఆర్.హెచ్.జి.బి. యం.యస్.యస్ సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ముబారక్ ఆధ్వర్యంలో డిఈఎ నిధులతో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లీడర్స్ కు అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ముబారక్ మాట్లాడుతూ ఆర్ బి.ఐ. 2014 సంవత్సరములో డిఈఎ ఫండ్ ఏర్పాటు చేశారని దీని ద్వారా ఆర్థిక అక్షరాస్య కల్పించడం జరుగుతుందన్నారు. బ్యాంకు ఖాతాలకు నామినీలు లేక పోవడం వలన ఖాతాలు ఉపయోగించకపోవడం, చనిపోయిన ఖాతాదారుల వారసులకు తెలియకపోడం వంటి ఖాతాలతో పాటు పది సంవత్సరాల పాటు ఖాతాలో లావాదేవీలు జరపకపోవడం వలన ఈ ఖాతాల నిల్వలను డిఈఎ పండ్ కు జమ అవుతాయని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఆర్.హెచ్.జి.బి. యం.యస్.యస్. సంస్థ స్టాఫ్ బాబు, వెంకటయ్య పాల్గొనడం జరిగింది.

## విఆర్‌ఓపై దాడిచేసిన వారిని అరెస్టు చేయాలి

మదనపల్లె, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :

విఆర్ఓ జయన్నపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. గాలివీడు మండలం పందికుంట గ్రామ పంచాయితీ విఆర్ఓ జయన్న విధి నిర్వహణలో ఉండగా అతనిపై దాడిచేసిన వారిపై ఎస్సి, ఎస్టి కేసు నమోదు చేసి అరెస్టు చేయాలన్నారు. ఎస్సికుటుంబానికి చెందిన విఆర్ఓ ప్రతిపక్ష నాయకులు దౌర్జన్యానికి పాల్పడ్డారని వెంటనే అరెస్టు చేయాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు తగు చర్యలు తీసుకోవాలన్నారు.

## రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది

మదనపల్లె, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తొందని మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మెపర్సన్ మనూజారెడ్డి, వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్‌లు తెలిపారు.శుక్రవారం మదనపల్లెలోని ఎంపి మిథున్‌రెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కక్ష రాజకీయాలకు పాల్పడుతోందన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా వైకాపా నాయకులపైన కేసులు పెట్టడమే లక్ష్యంగా పనిచేస్తొందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదినెలలు కావుస్తున్నా ఒక్క హామీను కూడా నెరవేర్చలేదన్నారు. వైకాపా ఎమ్మెల్యే, ఎంపిలపైన పనికట్టుకొని మద్యం, ఇసుక వంటి కేసులతో వేధిస్తొందన్నారు. విద్యుత్ సర్క్యూట్ వల్లే దస్త్రాలు దహనం అయ్యాయని తెలపడం జరిగిందన్నారు. అయినా సిఐడి పోలీసులు పనిగట్టుకొని వైకాపా నాయకులను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. విచారణ పేరుతో వైకాపా నాయకులను వేదిస్తే సహించేది లేదన్నారు. మద్యం కేసుల పేరుతో కూడా సిట్ పోలీసులు వైకాపా నాయకులను వేధించడం భావ్యం కాదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి మంచి పరిపాలన ఇవ్వాలన్నారు.

## దళితులు, మైనార్టీలపై దాడులు చేస్తే సహించం

కడప కార్పొరేషన్, ఏప్రిల్ 25 ప్రభాత వార్త:



దళితులు, మైనార్టీలపై దాడులు చేస్తే సహించమని, కులమతాలకు కతీతంగా ఉద్యమిస్తామని వైసీపీ జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి, అఖిలపక్ష నేతలు హెచ్చరించారు. కడప నగరంలో దళిత ఫోరం వ్యవస్థాపకులు బూసిపాటి కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో దళిత, క్రిస్టియన్, మైనార్టీల నాయకులు, మత పెద్దలు పాల్గొని అయా వర్గాలపై ఇటీవల జరిగిన దాడులను తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ కులాలు మతాల పేరుతో దాడులు జరుగుతున్నాయ తెలిపారు. కులం, మతం పేరుతో అనేక మంది అవమానాలకు, అణచివేతకు గురవుతున్నారని, వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో ఫాస్టర్లు, వైసీపీ మైనార్టీ నేత రాయల్ బాబు, వైసీపీ ఎస్సీ సెల్ ఛైర్మన్ వెంకటేష్, డిప్యూటి మేయర్ నిత్యానందరెడ్డి, పులి సునీల్ కుమార్, సీహెచ్ వినోద్‌కుమార్, శ్యాంసన్, కార్పొరేటర్ కే. బాబు, అఖిలపక్ష నేతలు నారాయణరెడ్డి, సీఆర్వీ ప్రసాద్, గుర్రప్ప, మహిళా నాయకురాళ్ళు రత్నకుమారి, నగర పాలక సంస్థ కోఅప్షన్ సభ్యురాలు మరియమ్మ పాల్గొన్నారు.

## ఉగ్రవాదంపై ఉక్కు పాదం మోపాలి

రాజంపేట అర్బన్ ఏప్రిల్ 25 ప్రభాతవార్త



కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేస్తున్న ఉపాధ్యాయులు

ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలించి శాంతి సామరస్యాలను కాపాడాలని ఉపాధ్యాయులు కోరారు. శుక్రవారం ఉగ్రవాదం,మతోన్మాదం నశించాలి ప్రపంచ శాంతి వర్ధిల్లాలంటూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ అనంతనాగ్ జిల్లా పెహల్ గావ్ లోని బైసరీన్ వ్యాలీ లో పర్యటిస్తున్న సందర్శకులపై కాల్పులు జరిపిన ఉగ్రవాదులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శన చేశారు. కొవ్వొత్తులతో మృతులకు నివాళి అర్పించారు.ఈ చర్య చాలా హేయమైనదని ,అనాగరిమని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు హరి ప్రసాద్, రాష్ట్ర కౌన్సిలర్ చెంగల్ రాజు, జిల్లా కార్యదర్శి వెంకట సుబ్బయ్య తదితరులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వాలు సైనిక బలాన్ని ప్రతి ఏడాది రిక్రూట్మెంట్ ల ద్వారా పెంచుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటన పునరావృతం కాకుండా దేశ సరిహద్దులను కట్టుదిట్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రమణయ్య, గోపాల కృష్ణ,శివయ్య, శివకుమార్, విశ్వనాథ్, కిషోర్,రవి చంద్ర ప్రసాద్, నాగరాజు, నరసింహా రావు,వెంకట రమణ, నరేష్, యోగానందం, సుబ్బారావు, పెన్నసర్లు శశిధర్, వెంకటేశ్వర రెడ్డి, ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వాహనం సీజ్

వాల్మీకిపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:

అక్రమంగా బియ్యాన్ని తరలిస్తున్న టెంపోవాహనాన్ని శుక్రవారం వాల్మీకిపురం సమీపంలో పోలీసులు పట్టుకుని సీజ్ చేసి స్థానిక పోలీసు స్టేషన్కు తరలించారు .రాయచోటి నుంచి వాల్మీకిపురం మీదుగా మదనపల్లె వైపు వెళ్తున్న ఓ టెంపోలో దాదాపు వంద బస్తాల రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో చాకచక్యంగా పోలీసులు దారికాచి టెంపోను పట్టుకుని సీజ్ చేసి స్టేషన్కు తరలించారు. స్థానిక ఎస్సై చంద్రశేఖర్ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా వెలుగుస్కూల్ వార్షికోత్సవం

మదనపల్లె, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :



జ్యోతి ప్రజ్వళన చేస్తున్న దృశ్యం

పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాల 27వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులుగా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ క్రిష్ణకిశోర్, డాక్టర్ గోపిక్రిష్ణలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుద్ధిమాంద్యుల సంక్షేమం కోసం వెలుగుసంస్థ వ్యవస్థాపకురాలు పద్మజ ఈ సంస్థను స్థాపించడం అభినందనీయమన్నారు. మదనపల్లెలో నడిచే మథర్‌థేరిస్సాలు వెలుగు సిబ్బంది అని కొనియాడారు. పద్మజ ఎంతో దృడసంకల్పంతో ఈ సంస్థను ప్రారంభించారు. ఇలాంటి వార్షికోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెలుగుస్కూల్ సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి, ఈసి సభ్యులు సుజాత, ప్రిన్సిపాల్ లీనాకుమారిలు అతిధులను పుష్పగుచ్చాలతో స్వాగతించారు. ఈ కార్యక్రమంలో శశిధర్‌రావు, అనీల్, రమణరావు, వార్డెన్ స్వీటి పాల్గొన్నారు.

## మలేరియా నిర్మూలనే లక్ష్యం

ముద్దనూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:



పట్టణ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణ నుంచి ఎల్ ఎం కాంపౌండ్, ఆరో వార్డు వరకు వైద్యాధికారులు శ్రీకాంత్, నాగార్జున ఆధ్వర్యంలో అంతర్జాతీయ మలేరియా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ర్యాలీ చేపట్టారు. మలేరియా నిర్మూలనే లక్ష్యంగా నినాదాలు చేస్తూ మలేరియా దోమలను గుడ్డు దశలోనే అరికట్టాలని ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, కమ్యూనిటీ హెల్త్ అధికారి ప్రసాద్ యాదవ్, ల్యాబ్ టెక్నీషియన్ జాన్సన్,, హెల్త్ సూపర్ వైజర్స్ శోభా కుమారి,రామారావు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

వాల్మీకిపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:

పట్టణశివారు ప్రాంతంలో ఉండే కాలనీ ప్రాంతాల్లో అనుమానితులు సంచరిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని స్థానిక సీఐ ప్రసాద్ బాబు అన్నారు. శుక్రవారం తెల్లవారిజామున పట్టణశివారు ప్రాంతంలోని కొత్త ఇందిరమ్మ కాలనీలో పోలీసులు కార్డెన్సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రాంతంలో రికార్డులు లేని వాహనాలను తీసుకెళ్లారు అనంతరం కాలనీప్రాంత వాసులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సీఐ మాట్లాడుతూ ఎవ్వరు చట్టవ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించబోమని హెచ్చరించారు. అలాగే రికార్డులు లేనివాహనాలను నడపటం నేరమన్నారు. సారాయి అమ్మినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వాల్మీకిపురం, గుర్రంకొండ ఎస్సైలు చంద్రశేఖర్, మధురామచంద్రుడు, పోలీసుల బృందం పాల్గొంది.



కాలనీ వాసులతో మాట్లాడుతున్న పోలీస్ అధికారులు

## పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా ర్యాలీ

చిన్నమండెం ఏప్రిల్ 25 ప్రభాతవార్త:




పహల్గాంలో ఉగ్రదాడిలో మరణించిన వివిధ రాష్ట్రాలకు చెందిన యాత్రికుల ఆత్మకు శాంతి చేకూరాలని శుక్రవారం కువైట్ మజీద్ దగ్గర నుండి పురవీధులలో హిందూ ముస్లీం సోదరులు శాంతి యుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టూరిజం కు వచ్చిన వారిపై ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదులపైకఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. భారత్ మాతకు జై అంటూ నినాదాలు చేశారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

పుల్లంపేట ఏప్రిల్ 25 ప్రభాతవార్త



సిసి రోడ్డుకు భూమి పూజ చేస్తున్న దృశ్యం

మండలం రెడ్డిపల్లి గ్రామంలో 60 లక్షల రూపాయల సిసి రోడ్డు కు భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవశ్రీధర్, కుడా చైర్మన్ రూపానంద రెడ్డిలు కలిసి భూమి పూజ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామ అభివృద్ధి మా ప్రధమ లక్ష్యం అని, పల్లె పల్లెకు రోడ్లు మంచినీరు విద్యుత్ వంటి మోలిక సదుపాయాలు కల్పన కోసం నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి అది రూపాయలు ఖర్చు చేస్తుందని ప్రతి కుటుంబానికి మంచి జరగేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డిఏ కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఉద్యమ కారునికి అశ్రునివాళి

తంబళ్లపల్లె ఏప్రిల్ 25 ప్రభాతవార్త ః



గత 30 ఏళ్ల క్రితం ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర స్థాయిలో మందకృష్ణ మాదిగ ఉద్యమ స్ఫూర్తితో తంబళ్లపల్లె మండలంలో ఎమ్మార్పీఎస్ స్థాపించిన నాగ మల్లయ్య చిరస్మరణీయుడు. మండలంలోని గుండ్లపల్లి కు చెందిన నాగమల్లయ్య ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడుగా జిల్లా స్థాయి నాయకుడిగా ఉద్యమంలో పాల్గొని ఎస్సీ వర్గీకరణ సాధించిన రోజే అమరుడు కావడం యాదృచ్ఛికం. ఆయన అనారోగ్యంతో మృతి చెందడం ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి తీరని లోటని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి నరేంద్ర మాదిగ, తంబళ్లపల్లె ఇంచార్జ్ వేటా మల్లికార్జునలు తెలిపారు. నాగమల్లయ్య అంత్యక్రియల్లో పాల్గొని పాడే మోసి ఆయనకు ఘనంగా నివాళులర్పించి ఆయన కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన అంత్య క్రియలకు మండలస్థాయి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల చరిత్రాత్మక విజయం

పీలేరు, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:



విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఇటీవల ముగిసిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అన్నమయ్య జిల్లా, పీలేరు మండలం, జంగంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అపూర్వమైన ప్రతిభను కనబరిచారు. ఈ పరీక్షల ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక మార్కులతో మండల స్థాయి 3వ, 4వ, 5వ స్థానాలను జంగంపల్లి పాఠశాల విద్యార్థులు సాధించడం గర్వకారణంగా నిలిచింది. మండల స్థాయిలో ఉత్తమ విజయాలు సాధించిన విద్యార్థులు ఎన్. మమత 577 మార్కులు సాధించి మూడవ స్థానం,టి.పూజ 574 సాధించి మార్కులు నాలుగవ స్థానం, ఎస్.రేవతి 573 మార్కులు సాధించి ఐదవ స్థానం సాధించారు.ఈ అద్భుత విజయాన్ని పురస్కరించుకొని పాఠశాలలో అభినందన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విజేత విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. గంగాధర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ,"ఈ విజయాలు ఉపాధ్యాయుల నిరంతర కృషి, విద్యార్థుల పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఫలితంగా సాధ్యమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. షరీఫ్, వి. రేణుక, బి.వి. రమణ, జి. రామామూర్తి, ఎన్. రమణయ్య, ఏ. ఆనంద్ రాజు, ఏ. అశోక్ కుమార్, ఎస్. ఎండీ. ఫరూక్ విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ ఘనత పాఠశాల ఖ్యాతిని మరింత పెంచడమే కాక, విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తోంది.

## నీళ్లు వృధా చేయకండి

రామసముద్రం ఏప్రిల్ 25 ప్రభాతవార్త



మండలకేంద్రం లోని కాప్పల్లి గ్రామపంచాయతీకి సంబంధించిన అజ్జంరెడ్డిపల్లి గ్రామంలో మంచినీటి కొళాయిల నుండి వచ్చే నీళ్లు వృధాగా వదలకూడదని ప్రజలందరికీ సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. అలాగే పైపులైను లీకేజీ లేకుండా ప్రజలందరూ వాటిని అరికట్టాలని గ్రామపంచాయతీ కార్యదర్శికి తగు సూచనలు ఇవ్వడం జరిగినది. అలాగే కాప్ప ల్లి గ్రామ పంచాయతీ లోని దిన్నిమీద దిగువ హరిజనవాడలో మంచినీటి ట్యాంకును పరిశీలించి అందులో ట్యాంక్ క్లీన్ చేసిన వేస్ట్ నీరు పోవు పైపులను మరమ్మత్తులు చేయాలని సర్పంచ్ కి మరియు పంచాయతీ సెక్రెటరీకి సూచనలు ఇవ్వడం జరిగింది, వెంటనే పైపులను మరమ్మత్తు చేయిస్తానని సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోఎ స్ ఎ .గఫూర్ , సర్పంచ్ నారాయణమ్మ తిప్పరాజు పంచాయతీ కార్యదర్శి బాబా మస్తాన్ ఇంజనీర్ అసిస్టెంట్ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## తహసీల్దార్ ఎదుట 9 మంది బైండోవర్

రామసముద్రం ఏప్రిల్ 25 ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాలకు చెందిన 9 మంది నిందితులు పార్వతమ్మ, సునీల్ బాబు, భాను ప్రకాష్, పవిత్ర, మంగమ్మ, వెంకటరమణ, మంజుల, రవి, బోయకొండ లను శుక్రవారం స్థానిక తహసీల్దార్ నిర్మలాదేవి ముందు హాజరు పరిచి, బైండోవర్ చేసినట్టు ఎక్సైజ్ ఎస్సై జబీ ఉల్లా తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వారిని కర్ణాటక మద్యం అమ్మకుండా ఉండి సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఆమె సూచించారు. లేని యెడల జరిమానా లేదా జైలు శిక్ష ఉంటుందని తహసీల్దార్ నిర్మాలాదేవి తెలిపారు.

## 27న శ్రీ చౌడేశ్వరి వైభవం నాటక ప్రదర్శన

ప్రొద్దుటూరు అర్బన్ ఏప్రిల్ 25 ప్రభాతవార్త

శ్రీ చౌడేశ్వరి ఆర్ట్స్ అసోసియేషన్ కళా సంస్థ దశమ వార్షికోత్సవ సందర్భముగా నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి చరిత్ర తెలిపే శ్రీ చౌడేశ్వరి వైభవం నాటకం ప్రదర్శిస్తున్నట్లు కళా సంస్థ అధ్యక్షులు కంభం పాములేటి తెలిపారు. ఈ నెల 27న ఆదివారం సాయంత్రం స్థానిక టీటీడీ ఈ నాటకం ప్రదర్శన ఉంటుందన్నారు.

# క్రికెట్ బెట్టింగ్స్‌కు దూరంగా ఉండండి

పుల్లంపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

క్రికెట్ బెట్టింగ్స్‌కు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి చదువుల పట్ల ఆసక్తి పెంచుకొని కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని రాజంపేట మోటారు వాహనాల తనిఖీ అధికారి వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. పుల్లంపేటలోని శివ పార్వతి ఉన్నత పాఠశాలలోని 31వ వార్షికోత్సవ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన పాల్గొని ప్రసంగిస్తూ 31 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ పాఠశాల నుండి చదువుకున్న విద్యార్థులు ఎంతోమంది ఉన్నత శిఖరాలు అధిరోహించినట్టు వక్తల దారా తెలుసుకున్నానని వారి బాటలోనే మీరందరూ నడిచే ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బాలబాలికలకు తెలియజెప్పారు. పాఠశాల కరస్పాండెంట్ సోమ బాలాజీ బాబు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో విద్యార్థుల తల్లిదండ్రులు కేవలం మార్కులకే ప్రాధాన్య తిస్తున్నారని కానీ అవి నిత్యజీవితంలో వాటి వలన ఉపయోగం లేదని విలువలతో కూడినటువంటి అభ్యసనం పిల్లలకి ఎంతో ముఖ్యమన్నారు. ఎంఈఓ చక్రధర్ మాట్లాడుతూ పిల్లలు ఎక్కువగా వ్యసనాలకు గురవుతున్నారని సమాజంలో డ్రగ్స్ అనే మహమ్మారి ఎక్కువగా వ్యాప్తి చెందుతుందని అలాంటి వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత చదువులు దిశగా విద్యార్థుల జీవనం కొనసాగించాలని హిత బోధ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయ లుహరి, ఎగ్జామినేషన్ ఇంచార్జ్ రేఖ, అల్లి, రమణ గీతా, మల్లేశ్వరి వనజ, సుజాత, శిరీష నందిని తదితరు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కరస్పాండెంట్ బాలాజీ బాబు

# మోటారు వాహన ప్రమాదాల క్లైయింలకు సంబంధించి తాజా నిర్వచనం

(సంతానము మరియు భార్యే కాదు.. వారు కూడా పరిహారానికి అర్హులే-సుప్రీం కోర్టు కీలక తీర్పు)

బద్వేలు లీగల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :

మోటారు వాహనాల ప్రమాదాల క్లైయింలకు సంబంధించి భారత అత్యున్నత న్యాయస్థానం కీలకమైన తీర్పునిచ్చింది. ఈ చట్టం క్రింద అనగా ఎంవి యాక్ట్‌లో లీగల్ రెప్రజంటేటివ్ నిర్వచనాన్ని సంకుచితంగా చూడకూడదని, మరణించిన వ్యక్తి యొక్క ఆదాయ వనరులపై ఆధారపడ్డ వారు కూడా లీగల్ రెప్రజంటేటివ్సే అవుతారని ధర్మాసనం వెల్లడించింది. రోడ్డు ప్రమాదాలలో వ్యక్తి మరణించడం వల్ల బాధింపబడే వారందరు కూడా లీగల్ రెప్రజంటేటివ్స్ అవుతారని, కేవలం భార్య, భర్త, పిల్లలు, తల్లిదండ్రులు మాత్రమే కానక్కర్లేదని ధర్మాసనం సుస్పష్టం చేసింది. వివరాలలోకి వెళితే... ఓ 24 ఏళ్ళ యువకుడు రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యాజ్యములో అతని తండ్రి, చెల్లెలును కూడా లీగల్ రెప్రజంటేటివ్స్‌గా పరిగణించాలన్న పిటీషన్‌ను మోటారు యాక్సిడెంట్ క్లైయిమ్స్ ట్రిబ్యునల్ పరిగణించలేదు. తండ్రి జీవించి వున్నాడు కాబట్టి ఆ విధంగానే చెల్లెలు కూడా చనిపోయిన వ్యక్తికి లీగల్ రెప్రజంటేటివ్స్ కాదని మోటారు యాక్సిడెంట్ క్లైయిమ్స్ ట్రిబ్యునల్ తీర్పునివ్వగా హైకోర్టు కూడా సమర్థించింది. దీనిపై పిటీషన్‌దారులు సుప్రీం కోర్టును ఆశ్రయించగా విచారణ జరిపిన ధర్మాసనం పై విధంగా తీర్పును వెలువరించింది. ఈ సందర్భంగా గుజరాత్ ఎస్ఆర్‌టిసి ఎదిరి రామన్ భాయ్, ప్రభాత్ భాయ్ (1987)3 ఎస్‌సిసి 234 మరియు ఎన్.జయశ్రీ ఎదిరి చోళమండలం మెజర్స్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (2022) 14 ఎస్‌సిసి 712 కేసులను ఉదహరిస్తూ సుప్రీం కోర్టు తాము ఆధారపడిన వ్యక్తిని కోల్పోవడం ద్వారా బాధితులు పరిహారానికి అర్హులవుతారని కూడా చెప్పింది. ప్రమాదాల వ్యాజ్యాల్లో పరిహారాలు కేవలం భార్య, పిల్లలు, తల్లిదండ్రులకు మాత్రమేగాక మరణించిన వారిపై ఆధారపడిన వ్యక్తి మరణించడం వలన ఎఫెక్ట్ అయిన అందరూ అనగా ప్రభావితులైన వారందరూ పరిహారానికి అర్హులేనని ధర్మాసనం పేర్కొనింది. ఈ సందర్భంగా ధర్మాసనం "మా ఉద్దేశ్యం ప్రకారం మోటారు వాహన ప్రమాదాల చట్టంలోని ఛాప్టర్ 12 ప్రకారం లీగల్ రెప్రజంటేటివ్ అనే పదానికి విస్తారమైన ఇంటర్‌ప్రిటేషన్ ఇవ్వాలి, అది భాగస్వామి, పిల్లలు, తల్లిదండ్రులకు మాత్రమే పరిమితమైనది కాదు. మా ఉద్దేశ్యం ప్రకారం వ్యక్తి మరణించడం వల్ల తాము నష్టపోతున్నామన్న విషయాన్ని నిరూపించగలిగితే చాలు, అట్టి వారి క్లైయిం పిటీషన్ చెల్లుతుంది. ఎన్.జయశ్రీ వ్యాజ్యములో న్యాయస్థానం చెప్పినట్లుగా మోటారు వెహికల్స్ ప్రమాద చట్టంలోని 166వ సెక్షన్ ప్రకారం రోడ్డు ప్రమాద మరణం వల్ల బాధితులైన ప్రతి లీగల్ రెప్రజంటేటివ్ కూడా పరిహారానికి అర్హులే" అని ధర్మాసనం తీర్పును వెలువరించింది. ఈ వ్యాజ్యములో చనిపోయిన వ్యక్తి చెల్లెలు లేదా అక్క, తండ్రిని కూడా లీగల్ రెప్రజంటేటివ్‌లుగా గుర్తించి వారికి కూడా పరిహారం చెల్లించాల్సిందేనని ధర్మాసనం కీలకమైన ఆదేశాలను జారీ చేస్తూ ఈ తీర్పులో ప్రస్ఫుటం చేసింది. (సాధన తోమార్ మరియు ఇతరులు ఎదిరి అశోక్ కుష్వా మరియు ఇతరులు, సివిల్ అప్పీల్ నెం.3763/2025 అరైజింగ్ ఔట్ ఆఫ్ ఎస్ఎల్‌పి(సి) నెం.6986/2023).

## సామాన్య ప్రజలను ఉగ్రదాడిలో పొట్టన పెట్టుకోవడం బాధాకరం



ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :

అమాయకులైన ప్రజలను ఉగ్రదాడిలో పొట్టన పెట్టుకోవడం చాలా బాధాకరమని డిఫెన్స్ ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ప్రొద్దుటూరు డివిజన్ అధ్యక్షుడు నేట్ల బాల వీరా రెడ్డి తెలిపారు. ఈ విషయమై శుక్రవారం స్థానిక శివాలయం సెంటర్‌లో కోవత్తులు వెలిగించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్ముకశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పెహల్గాంలో మంగళవారం జరిగిన ఉగ్రవాద దాడిని మాజీ సైనికుల సంఘం ప్రొద్దుటూరు డివిజన్ తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ప్రశాంతంగా ఉన్న జమ్ముకశ్మీర్ లో అల్లకల్లోలం సృష్టించి తద్వారా భారత దేశాన్ని విచ్ఛిన్నం చేయాలనే దురుద్దేశంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు. అమాయకులైన ప్రజలను ఉగ్రదాడిలో పొట్టన పెట్టుకోవడం చాలా బాధాకరమని తెలిపారు. క్రొత్తగా వివాహం చేసుకుని, విహారయాత్రకు వెళ్లిన నావల్ అధికారి వినయ్ నర్వాల్ ను కూడా హతమార్చాడం మనసును కలచివేసిందన్నారు. అదేవిధంగా నెల్లురు జిల్లా కావలి కి చెందిన ఓ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ వంట్లో నలభై బులెట్స్ దిగేవిధంగా నిరాయుదలపై కాల్పులు జరపడం అత్యంత శోచనీయమన్నారు. భారత సైనికులు తోందరలోనే ఆ ఉగ్రవాదులను మరియు వారి మూలాలను సైతం అంతమొందిస్తారనడంలో సందేహం లేదని స్పష్టం చేశారు. ఈ క్రమంలో మాజీ సైనికులు ప్రభుత్వానికి సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో డిఫెన్స్ ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ప్రొద్దుటూరు డివిజన్ ఉపాధ్యక్షుడు ఏ పి పీరయ్య, జనరల్ సెక్రటరీ మరియు ట్రెజరర్ కే సాంబ శివారెడ్డి, సెక్రటరీ పీ శంకర రెడ్డి, జాయింట్ సెక్రటరీ రమేశ్ బాబు, మెంబర్స్ మెహన్, పి లక్ష్మి రంగా, డి దస్తగిరి, యు సుబ్బా రెడ్డి, యెన్ హుసేన్ వలీ, సింగమ్ శివారెడ్డి, యెన్ రామ తులసయ్యా మరియు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ కొవ్వొత్తులతో నిరసన




బద్వేలు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

బైసరాన్, పహల్గాంలో నిరాయుధ పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని సిపిఐ యమ్ యల్ లిబరేషన్ తీవ్రంగా ఖండిస్తున్నదని, ఈ దాడిలో మరణించిన మరియు గాయపడిన బాధితులకు పార్టీ ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నదన్నారు.,బాధిత కుటుంబాలకు సంఘీభావం ప్రకటిస్తూ, ఉగ్రదాడిని ఖండిస్తూ పట్టణంలోని నాలుగు రోడ్లకు కొవ్వొత్తులతో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి బందెల ఓబయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బందెల ఓబయ్య మరియు జిల్లా నిర్మాణ కమిటీ సభ్యులు సంగటి చంద్రశేఖర్ లు మాట్లాడుతూ, మొన్నటి దినం జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 26 మందిని చంపడం చాలామందిని గాయపరచడం దారుణమని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మేల్కొని పద్ధతి వైఫల్యాలను సరిదిద్దుకొని తక్షణమే రక్షణ శాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. మోడీ ఐక్యరాజ్యసమితిలో పాకిస్థాన్ సభ్యత్వం రద్దు చేసి, ద్వైపాక్షిక సంబంధాలను వాణిజ్య ఒప్పందాలను నిలుపుదల చేసే విధంగా తీర్మానం చేయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చంద్ర మోహన్ రాజు, జకరయ్య విద్యార్థి సంఘం జిల్లా నాయకులు బండి అనిల్ నియోజకవర్గం పార్టీ నాయకులు రామరాజు, కే బాబు, విజయరావు, నారాయణ, జయరామరాజు,చిన్న, చంద్రపాల్, పాండు, సుబ్రమణ్యం, చెన్నయ్య, గుర్రప్ప, శివశంకర్, శాంసన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నిమ్మనపల్లె, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ నందు మాట్లాడుతూ ప్రతి ఏడాది ఏప్రిల్ 25న మలేరియా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకొంటున్నామని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతే మలేరియా నివారణ చేయవచ్చునన్నారు. ప్రతి గ్రామంలో గుంతలు పూడ్చడం, నీటి నిల్వలు లేకుండా చూసుకోవడం చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ దోమతెరలను వాడుతూ మాస్కిటో కాయిల్స్‌ను ఉపయోగించాలన్నారు. వారానికి ఒక్కసారి శుక్రవారం ఇంటిలోని పాత్రలు, ట్యాంకులను శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ ర్యాలీలో వైద్యసిబ్బంది, ఆశాలు,ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన

పెద్దమండెం ఏప్రిల్ 25 ప్రభాతవార్త

మండలంలో శుక్రవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆకస్మిక పర్యటన చేశారు. మండలంలోని డంపింగ్ యార్డ్ చెత్త నుండి సంపద సృష్టించడం పొడి చెత్త తడి చెత్త లన వేరుశకపోవడంతో మండల అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. తడిచెత్త, పొడిచెత్త వేరు చేయాలని అధికారులు ఆదేశించారు. రోడ్డు పక్కన ఉన్న చెత్తను తొలగించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని అన్నారు పరిశుద్ధం ద్వారా ఆరోగ్యాలు బాగుపడతాయన్నారు వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు అనంతరం మంచినీటి కొరత కొత్త రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అవసరమైతే ట్యాంకులను ఏర్పాటు చేయాలని సూచించారు అసంపూర్తిగా ఉన్న కాలనీలను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు మండలంలో కాలనీకు పట్టాయిలో ఇవ్వాలని ఎంపీపీ పూర్ణచంద్రిక కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు అలాగే గ్రామంలో ఉన్న చిన్న చిన్న భూ సమస్యలను అబ్దుల్ స్వీకరించి వాటిని పరిష్కరించాలని తాసిల్దార్ సయ్యద్ అహ్మద్ కు సూచించారు అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు మండలంలో సమస్యలను పరిష్కరించాలని కోరారు అనంతరం ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు డాక్టర్లతో సమావేశం నిర్వహించి వివిధ రకాల వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అధికారులను సిబ్బందిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ఎంపీటీవో శ్రీధర్, హౌసింగ్ ఏఈ అక్రమ్ ఆర్డబ్ల్యాస్ డిఈలో పాల్గొన్నారు.

## చర్యలు మరింత వేగవంతం చేయాలి


మలేరియా వ్యతిరేక ర్యాలీ చేస్తున్న వైద్యులు, వైద్య బృందం

పీలేరు ఏప్రిల్ 25 ప్రభాతవార్త :

మలేరియా నిర్మూలనా చర్యలు మరింత వేగవంతం చేయాల్సిన ఆవశ్యకత ఉందని పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి. చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని తలుపుల, రేగళ్ళు పి.హెచ్.సిల ఆరోగ్య సిబ్బంది నిర్వహించిన అవగాహన ర్యాలీని ఉద్దేశించి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, సబ్ యూనిట్ అధికారి విద్యా సాగర్ మాట్లాడుతూ జ్వరం ఏదైనా మలేరియా పరీక్షలు తప్పనిసరని, వ్యాధి నిర్ధారణ తర్వాత తగు చికిత్స పొందడం చాలా మంచిదన్నారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడేగా పాటిస్తూ, నీటి నిలువలను తరచూ శుభ్రపరచడమే కాకుండా వాటిపై మూతలు పెట్టడం వల్ల దోమలు అందులో గుడ్లు పెట్టకుండా నివారించవచ్చని తెలియజేశారు. అనంతరం పురవీధులలో గుండా "దోమల అంతం అందరి పంతం", "జ్వరమా మలేరియా కావచ్చు" అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేసి తదుపరి మానవహారం, ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ జయలక్ష్మి, సబ్ యూనిట్ అధికారి విద్యాసాగర్, హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, యంపిహెచ్ఇఓ శ్రీనివాసులు, సూపర్ వైజర్స్ మోహన్, కుసుమ, పవన్ కుమార్, ఏ.యన్.యంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పహల్గాం ఉగ్రదాడిపై కొవ్వొత్తుల ర్యాలీ

- ఉగ్రవాదాన్ని ఖండిస్తూ శాంతి సందేశం



(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం ప్రాంతంలో ఇటీవల ఉగ్రవాదులు జరిపిన దారుణమైన దాడిలో అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయిన ఘటనపై అన్నమాచార్య యూనివర్సిటీ, రాజంపేట తరపున తీవ్ర సంతాపం ప్రకటిస్తూ శుక్రవారం విశ్వవిద్యాలయ స్థాయిలో మోన ప్రార్థనతో పాటు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించబడింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఆడిటోరియంలో అన్ని కళాశాలల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఒకటై మోనంగా రెండు నిమిషాలు ప్రార్థన చేశారు. అనంతరం, విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డా. ఈ. సాయి బాబా రెడ్డి మార్గదర్శనంలో విద్యార్థులు, అధ్యాపకులు చేతుల్లో దీపాలను పట్టుకుని ప్రధాన గేట్ వరకు కొవ్వొత్తుల ర్యాలీగా నడిచి, ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండిస్తూ శాంతికి ప్రతీకలయ్యారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్. మల్లికార్జున రావు, అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్సెస్ ప్రిన్సిపాల్ డా. ఎస్.ఎం.వి. నారాయణ, యూనివర్సిటీకి చెందిన అన్ని కళాశాలల ప్రిన్సిపాల్స్, అన్ని విభాగాల శాఖాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఈ. సాయి బాబా రెడ్డి మాట్లాడుతూ "మానవతను తుంచేసే ఈ ఉగ్రవాద చర్యలను విశ్వవిద్యాలయం తరపున ఖండిస్తున్నామని, ఈ ఘటనలో తమ ప్రాణాలు కోల్పోయిన వారికి ఘన నివాళులు అర్పిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు నైతిక బాధ్యతతో మానవతా విలువలను కాపాడేలా తాము ప్రేరేపిస్తున్నామన్నారు. ఈ కొవ్వొత్తుల ర్యాలీ వలన విద్యార్థులలో దేశభక్తిని, సామాజిక బాధ్యతను పెంపొందించడమే కాకుండా, మనసుల్ని కలిపే శాంతి సందేశాన్ని సమాజానికి అందించవచ్చని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ముగింపులో బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, భగవంతుడు వారికి మనోధైర్యం ప్రసాదించాలని అందరూ ప్రార్థించారు.

## హిందువులపై జరిగిన దారుణ కాండను నిరసిస్తూ హిందువుల ర్యాలీ




బద్వేల్ అర్బన్ ఏప్రిల్ 25 ప్రభాతవార్త

జమ్ము కాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రదాడి, పశ్చిమ బెంగాల్లోని హిందువులపై జరిగిన దాడిని ఖండిస్తూ శుక్రవారం బిజెపి మరియు ఆర్ఎస్ఎస్ సంఘాల ఆధ్వర్యంలో హిందువులు భారీ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం పోరుమామిళ్ల రోడ్డులోని జడ్పి బాలల ఉన్నత పాఠశాల నుంచి అమరవీరుల స్తూపం వద్ద, మరియు నాలుగు రోడ్ల ప్రధాన రహదారుల వెంబడి నిరసన ర్యాలీ నిర్వహించారు. మరలా ఇటువంటి దాడులకు పాల్పడకుండా పాకిస్తాన్ కు గట్టిగా గుణపాఠం చెప్పి, పశ్చిమ బెంగాల్లో రాష్ట్రపతి పాలన విధించాలన్న హిందూ సంఘం నేతలు కోరారు. ఈ ర్యాలీలో హిందూ ధర్మ రక్షా వేదిక కన్వీనర్ సి. రామకోటి రాజు, బీజేపీ బద్వేలు అధ్యక్షులు ధర్మిశెట్టి వెంకట సుబ్బయ్య, విశ్వ హిందూ పరిషత్ కడప జిల్లా ఉపాధ్యక్షులు కొండపల్లి వెంకట సుభాష్ కుమార్, ఆర్ ఎస్ ఎస్. అక్కి సంజీవ రెడ్డి ,అక్కి రాజశేఖర్ రెడ్డి, బద్వేల్ మండలాధ్యక్షులు పెరుగు వెంకటయ్య, గోపవరం అధ్యక్షులు పత్తిపాటి నరసింహులు, బద్వేల్ బలిజ సేవా సంఘం అధ్యక్షులు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య, తుమ్మలపెంట సురేష్ బాబు, అడ్వకేట్ పత్తి నాగేంద్రప్రసాద్, జొన్నలగడ్డ సుధాకర్, తులసి వెంకట శివ నారాయణ, వాయులేటి సూర్యనారాయణ, పెద్దిరెడ్డి చెన్న కృష్ణారెడ్డి, రూపరాజు మహేశ్వరరావు, బద్వేల్ మున్సిపాలిటీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నానబాల వెంకటేశ్వర్లు ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆవుల వెంకట్, అంకయ్య, ఆవుల చిన్ని,బాసికాల శ్రీనివాసులు, తిరుమలరెడ్డి తిరుపతి రెడ్డి, నరసింహయాదవ్, బిజెపి సీనియర్ నాయకులు కుప్పాల నరసింహులు, చెన్న కృష్ణారెడ్డి మాడిశెట్టి ప్రసాద్, వెంగయ్య, కటారు రామయ్య, పందుగాయల రమణ, అనాల నరసింహ ప్రసాద్, రామసుబ్బారెడ్డి శ్రీనివాసులు, పోతురాజు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కడపలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం

కడప కార్పొరేషన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:



మతాల మధ్య చిచ్చుపెట్టి, మత విద్వేషాలను రగిలించేందుకు ప్రయత్నిస్తున్న పాకిస్తాన్ చర్యలను భారత ప్రభుత్వం తిప్పికొట్టాలని జనసేన పార్టీ జిల్లా నాయకులు జీవీ.రమణయ్య కోరారు. ఉగ్రవాదుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన వారికి కన్నీటి నివాళి అర్పిస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం కడపలో అన్నమాచార్య విగ్రహం నుంచి శ్రీకృష్ణదేవ రాయ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. కూడలిలో మానవహారం నిర్వహించి అనంతరం ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జనసేన నేత జివి. రమణ మాట్లాడుతూ జమ్ము కశ్మీర్‌లో యాత్రికులపై ఉగ్రమూకలు దాడికి పాల్పడటం దారుణమన్నారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు యావత్ ప్రజానీకం బయటికి వచ్చి తమ సంఘీభావాన్ని తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గజ్జల సాయిస్వరూప్, తుంగా రమణయ్య, రంజిత్, తొట సుమన్, రాజ్ రాయల్, బలిశెట్టి సాయి, ఉంగరాల విజయ్, తోట సుమన్, ముత్తరాస్‌పల్లె శ్రీకాంత్, భరత్, సిద్దు, తేజ, బాబు, లోహి, రాజా పాల్గొన్నారు.

## పాకిస్థాన్‌ను ఉగ్రవాద దేశంగా ప్రకటించాలి

మాజీ సైనికసంఘం అధ్యక్షులు శ్రీనివాసులు



మాజీ సైనికులు ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మదనపల్లె, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :

పాకిస్థాన్‌ను ఉగ్రవాద దేశంగా ప్రకటించాలని మాజీ సైనికసంఘం అధ్యక్షులు కంచెర్ల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని కమ్మవీధిలో ఉన్న ఓ ప్రైవేటు పంక్షన్‌హాలు మాజీ సైనికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్థాన్‌ను ఉగ్రవాద దేశంగా ఐక్యరాజ్యసమితి ప్రటించాలని డిమాండ్ చేశారు. జమ్మూకాశ్మీర్‌లో పహల్గాలో ఉగ్రవాద కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని నివాళులర్పించారు. అనంతరం పట్టణంలో మాజీ సైనికులు ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక వేల్ఫేర్ అధికారి రజాక్, చిత్తూరు, కడప కార్యాలయాల క్లర్క్‌లు, పీలేరు అధ్యక్షులు రెడ్డప్పరెడ్డి, పుంగనూరు మాజీ సైనికుల ఉపాధ్యక్షులు లక్ష్మినారాయణ, సెక్రటరీ వెంకటస్వామి, ప్రతాప్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, దిలీప్, మాజీ సైనికులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో బిందులత మండల సెకండ్

పులివెందుల, ఏప్రిల్25, ప్రభాతవార్త:



పది తరగతి పరిక్షల ఫలితాల్లో స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని ఏ.బిందులత మండల సెకండ్ గా నిలిచింది. 579 మార్కులతో తన ప్రతిభను చూపించింది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా మార్కులు సాధించడం పట్ల ప్రజలు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఏ.బిందులత ఎస్సీ బాలికల వసతి గృహంలో ఉంటూ చదువుపై శ్రద్ధ కనబరచి ఈసారి పదోతరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిందని, తాలుకా స్థాయి హాస్టల్ విద్యార్థుల్లో టాప్ స్థానంలో నిలిచిందని ఎస్సీ బాలికల వసతి గృహం వార్డెన్ నాగేశ్వరమ్మ హర్షం వ్యక్తం చేస్తూ బిందులతను అభినందించారు.

## పరిసరాలు పరిశుభ్రత పాటిస్తే మలేరియాను అరికట్టవచ్చు

మైదుకూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:

పరిసరాలు పరిశుభ్రత పాటిస్తే మలేరియాను అరికట్ట వచ్చునని మండలంలోని జీవీ సత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుధా పేర్కొన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని డాక్టర్ సుధా ఆధ్వర్యంలో జీవీ సత్రంనందు శుక్రవారం మలేరియా దినోత్సవం ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ మలేరియా వ్యాధి దోమల ద్వారా వ్యాపించే ప్రబలమైన వ్యాధి దీనిని సకాలంలో గుర్తించి సరైన చికిత్స తీసుకోవలెనని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ముప్పు ఏర్పడుతుందని ఇంట్లో ఇంటి పరిసరాల్లోఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవలెనని. అలాగే దోమతెరలు, కాయిల్స్, మస్కిటో లిక్విడ్స్, పొడవాటి దుస్తులు ధరించడం మురికి నీటి పై వేస్ట్ ఆయిల్ చల్లడం ఇలాగ ప్రజలు పరిసరాలు పరిశుభ్రత పాటిస్తే మలేరియా అంత మవుతుందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ బి.నర్సింహారెడ్డి, ఎంపీహెచ్ఈఓ వెంకటరమణ, హెల్త్ సూపర్వైజర్ నవనీతమ్మ ,మరియు ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.




## పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ వాసవి అపార్ట్మెంట్లో కొవ్వొత్తులతో నిరసన

బద్వేల్ అర్బన్ ఏప్రిల్ 25: ప్రభాతవార్త

జమ్ము కాశ్మీర్ లోని పహల్గాం ఉగ్ర దాడిని ఖండిస్తూ అసువులు బాసిన బాధితులకు అశ్రునివాళ్లను అర్పిస్తూ బద్వేల్ వాసవి అపార్ట్మెంట్లో పలువురు కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమాన్ని శ్రీ వాసవి అపార్ట్మెంట్ అధ్యక్షులు పి.వి.ఎన్ ప్రసాద్, సెక్రెటరీ తుమ్మలపెంట సురేష్ బాబు, ట్రెజరర్ ద్నొతంశెట్టి కిషోర్ కుమార్, అడ్వకేట్ పత్తి నాగేంద్రప్రసాద్, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే.వీ సుబ్బారావు, వాసవి క్లబ్ అధ్యక్షులు సిద్దయ్య, వనిత క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, తో పాటు పలువురు మహిళలు కొవ్వొత్తులు పట్టుకుని పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ నిరసన చేపట్టినారు అనంతరం వారు మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని అనిచివేసే విషయంలో మన ప్రధాని నరేంద్ర మోడీకి భారతీయులందరూ పూర్తి మద్దతు ఉంటుందని వారు తెలిపారు, అనంతరం మృతి చెందిన పలువురికి వారు నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో ముచ్చర్ల సుధాకర్ రావు పత్తి మురళి కృష్ణ బెస్తవేముల సుబ్బారావు ఎస్వి సుబ్బారావు, తుమ్మలపెంట రామకృష్ణ సృజన్, ముచ్చర్ల సుజాత, తుమ్మలపెంట జయప్రదాదేవి, నీలిమ, కొప్పర్తి పరమేశ్వరి, కుప్పం శర్వాణి, సముద్రాల పద్మావతి, పత్తి హేమలత, చాటకొండు లక్ష్మి, చిన్ని లక్ష్మి, మేడ జ్యోతి, కొప్పరపు అనిత కుమారి తోపాటు పలువురు వాసవి అపార్ట్మెంట్ సభ్యులు పాల్గొన్నారు.



## జీవో 35ను సవరించాలని వినతి

పెండ్లిమర్రి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:

ఏపీ పంచాయతీరాజ్ పరిపాలనాధికారుల సంఘం అధ్యక్షుడు ఎస్.అల్తాఫ్ హుసేన్ ఆధ్వర్యంలో పెండ్లిమర్రి మండల ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించిచారు. ఈ సందర్భంగా అల్తాఫ్ హుసేన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన నెంబర్ 35 ద్వారా రాష్ట్రంలోని ఏవోలకు చాలా అన్యాయం జరిగిందని తద్వారా మినిస్టీరియల్ సిబ్బంది కూడా జీవో అమలు అయితే పదోన్నతులు రావని వెంటనే ఈ జీవోను నిలుపుదల చేయాల్సిందిగా నిరసన తెలిపారు. అలాగే ఏపీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు టి.విన్సెంట్‌తో ఏపీ సీఎం, డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ మాత్యులకు ఇటీవల ఏపీ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ నందు చేపట్టిన ప్రక్షాళనలో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారుల ప్రత్యక్ష నియామకాలను రద్దు చేయించు వాటిని పదోన్నతుల ద్వారా నియమించాలని విడుదల చేసిన జీవోనెం 35లో మండల పరిషత్ అభివృద్ధి అధికారుల పదోన్నతులకు ఫీడర్ కేటగిరిలో సమానమైన విస్తరణాధికారుల మరియు పరిపాలనాధికారులకు సమానంగా కేటాయింపులు జరపక ప్రత్యక్ష నియామకాల కేటాయింపు 30% ఏకమొత్తంగా విస్తరణాధికారులకే కేటాయింపును మరియు విస్తరణ అధికారులను మాత్రమే ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారులుగా పేరఉ మార్చుట, పరిపాలనాధికారులకు పూర్వం కేటాయించి ఉన్న 34 శాతం మాత్రమే కొనసాగించి సదరు కేటాయింపును కూడా క్యాడర్ ఆధారంగా కాకుండా ఖాళీల ఆధారంగా కేటాయింపు చేయుట వలన జిల్లా పరిషత్ మండల ప్రజా పరిషత్ ఇంజనీరింగ్ కార్యాలయంలో తదితర చోట పనిచేస్తున్న పరిపాలనాధికారులు, సీనియర్ సహాయకులు, జూనియర్, రికార్డు, ల్యాబ్, తదితరసిబ్బందుల పదోన్నతులలో స్తబ్దత ఏర్పడి ఒకే హోదాలో పని చేసి పదవి విరమణ చేయాల్సి పరిస్థితి ఏర్పడి పంచాయతీరాజ్ శాఖలో అసమానతలు ఏర్పడుతున్నాయన్నారు. వారు సీఎం, డిప్యూటీ సీఎంలు జీవో 35ను సవరించాలని ఏపీ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం, ఏపీ పంచాయతీరాజ్ 4వ తరగతి ఉద్యోగుల సంఘం పెండ్లిమర్రి శాఖ తరుపున విన్నవించడం జరిగని ఏపీ సురేంద్రనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసులు, ప్రకాష్, జేఏ రాజేష్, టైపిస్ట్ పృధ్వీ పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలి

సుండుపల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:

మండల పరిధిలోని రాయవరం ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా డాక్టర్ రుబీనా ఆధ్వర్యంలో ర్యాలీ మరియు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ రుబీనా మాట్లాడుతూ మలేరియా ఆడ అనాఫిలస్ దోమకాటు ద్వారా మలేరియా వస్తుందని, ఈ దోమ మంచి నీటి లో పెరుగుతుందని మలేరియా రెండు రకాలు వైరస్ మరియు ఫాల్సీఫరం మలేరియా వచ్చిన వారికీ చలి, జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి, వొనుకు ఉంటుందని తెలియజేశారు. మలేరియా జ్వరం రాకుండ ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు దోమతేరలు వాడాలని, దోమల నివారణకు మన అందరి బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెఇ వీరన్నారాయణ, సిహెచ్ఓస్ ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

